RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :246 మంగళవారం , డిసెంబర్ 30, 2025, పేజీలు -20 వెల :5/-

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్

కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు

కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు

కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు

అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు -మిగతా2లో



## కెసిఆర్ ఎందుకు వెళ్లారో.. ఆయననే అడగండి

**తెలంగాణపత్రికప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో -మిగతా2లో



## రేవంత్ ఓ మెట్టు ఎక్కారు.. కేటీఆర్ పది మెట్లు దిగారు!

**తెలంగాణపత్రికప్రతినిధి:** రేవంత్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఆవేశం లేదా వ్యక్తిగత కోపంతో అసలు సాధ్యం కాదు. ఆలోచననే ఎదుర్కోవాలి. కేసీఆర్ గైర్హాజరీలో రేవంత్ ను ఎదుర్కొంటున్న కేటీఆర్..రోజులు గడుస్తున్న రేవంత్ రాజకీయాన్ని అర్థం చేసుకోలేక ఇరుక్కుపోతున్నారు. సోమవారం అసెంబ్లీలో అదే కనిపించింది. అందరూ కేటీఆర్ గురించి వ్యతిరేకంగా చెప్పుకునేలా.. రేవంత్ ను అభినందించేలా ఒక్క సన్నివేశంతో సీన్ మారిపోయింది.కసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అందరి కంటే ముందే వచ్చి తన కుర్చీలో కూర్చున్నారు. సభ ప్రారంభమయ్యే ముందు సీఎం రేవంత్ వచ్చారు. సభలో వచ్చీ రావడంతోనే కేసీఆర్ ను చూసి నేరుగా ఆయన -మిగతా2లో

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'

అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. -మిగతా2లో

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం డీపీఆర్ ఆమోదం
- పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం
- సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**తెలంగాణపత్రికప్రతినిధి:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై -మిగతా2లో





## అమెరికాలో రోడ్డు ప్రమాదం

గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం

**తెలంగాణపత్రికప్రతినిధి:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం -మిగతా2లో

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**తెలంగాణపత్రికప్రతినిధి:** సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన -మిగతా2లో



## సనాతన హిందూ ధర్మపరిరక్షణ

దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి

బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్

**తెలంగాణపత్రికప్రతినిధి:** ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ -2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని



పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మిగతా2లో

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై -మిగతా2లో



## కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని

కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ -మిగతా2లో

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా..

- ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల చేసిన స్టేట్ ఎలక్షన్ కమిషన్

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు అడుగులు పడ్డాయి. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ మరియు ప్రచురణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (TSEC) సోమవారం (డిసెంబర్ 29, 2025) అధికారిక -మిగతా12లో



## కెసిఆర్ ఎందుకు వెళ్లారో..ఆయననే అడగండి

-మొదటి పేజీ **తరువాయి :** ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు.అంతేకాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్టాటజీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేయనున్నారు. మరికాసేపట్లో బీఏసీ సమావేశం జరుగనుంది. అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

-మొదటి పేజీ **తరువాయి :** తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

-మొదటి పేజీ **తరువాయి :** ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ.3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మొయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రిమినల్స్ అధునాతన సాంకేతికతను ఉపయోగించి అమాయకులను మోసం చేస్తున్నారని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

## సనాతన హిందూ ధర్మపరిరక్షణ

-మొదటి పేజీ **తరువాయి :** వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్, అధికార ప్రతినిధి జె.సంగప్ప, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్‌తో సహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్‌తో కలిసి ఈ సినిమాను చూశారు. అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. 'అఖండ- 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ-2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు.

## రేవంత్ ఓ మెట్టు ఎక్కారు.. కేటీఆర్ పది మెట్లు దిగారు!

-మొదటి పేజీ **తరువాయి :** భలో వచ్చీ రావడంతోనే కేసీఆర్ ను చూసి నేరుగా ఆయన వద్దకే వెళ్లారు. ప్రతిపక్ష్ నేతను అలా అసెంబ్లీలో చూడటం అదే మొదటి సారి. వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించి యోగక్షేమాలు అడిగారు. ఆ సమయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలు అందరూ లేని నిలబడ్డారు. కానీ కేటీఆర్, కౌశిక్ రెడ్డి మాత్రమే లేచి నిలబడలేదదు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. కౌశిక్ రెడ్డి లేవడానికి ప్రిపేర్ అయినా కేటీఆర్ లో చలనం లేకపోవడంతో.. తాను ఒక్కడినే లేచి నిలబడితే కేటీఆర్ వద్ద మార్కులు పోతాయని ఆయన కూడా లేవలేదు. తన తండ్రిని సభాసంప్రదాయాల ప్రకారం సీఎం గౌరవిస్తూంటే.. కనీసం సభా మర్యాదలు కూడా పాటించాలని కేటీఆర్ అనుకోలేకపోయారు. కేటీఆర్ వ్యక్తిత్వాన్ని, ఆవేశాన్ని ఇలా రేవంత్ ఎక్స్ పోజ్ చేసినట్లయింది. ఆయనపై సోషల్ మీడియాలో విపరీతంగా వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. రాజకీయాలు ఎలా ఉన్నా వ్యక్తిగత గౌరవమర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలని సలహా ఇస్తున్నారు. కేసీఆర్ ను రేవంత్ ప్రత్యేకంగా గౌరవించడంపై కేటీఆర్ కూడా చిట్ చాట్ లో స్పందించారు. కేసీఆర్ కు గౌరవం ఇవ్వడం మంచిదేనని రాజకీయంగా కూడా అలాగే ప్రవర్తించాలన్నారు. కేటీఆర్ కు రాజకీయం రాజకీయమే.. వ్యక్తిగతం.. వ్యక్తిగతమే అన్న తేడా చూడలేకపోతున్నారని సెటైర్లు వినిపిస్తున్నాయి. ఇలా అయితే కేటీఆర్.. రేవంత్ రాజకీయాన్ని తట్టుకోలేరని తేల్చేస్తున్నారు. ఒక్క రోజు అసెంబ్లీ ఘటన కేటీఆర్‌కు మైనస్‌గా మారింది.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

-మొదటి పేజీ **తరువాయి :** ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్‌ఎంసీలో ఓఆర్‌ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్‌ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్‌టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

-మొదటి పేజీ **తరువాయి :** తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి చైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

-మొదటి పేజీ **తరువాయి :** ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం స్టే

-మొదటి పేజీ **తరువాయి :**గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

-మొదటి పేజీ **తరువాయి :**అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడే వైకుంఠ ఏకాదశి,దాని విశిష్టత

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, డిసెంబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ముక్కోటి ఏకాదశి లేదా వైకుం ఠ ఏకాదశి ఎందుకు జరుపు కుంటారు?దీన్ని జరుపుకోవ డానికి పురాణాలు విభిన్న కథలను తెలియ చేస్తున్నాయి.ముక్కోటి ఏకాదశిని వై కుంఠ ఏకాదశి అని కూడా అంటారు. సౌరమానం ప్రకారం జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది. ముదుకోట్ల మంది దేవతలతోవిష్ణువుభూలోకానికి దివికి వచ్చిన రోజు కనుక ముక్కోటిఏకాదశి అని పేరు వచ్చింది. ఏడాదికి ఇరువైనాలుగు ఏకాదాశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణంలోకి రాబోయేముందు వచ్చేధనుర్మాస ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా, సూర్యుడు ధనస్సురాశిలో మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈరోజు వైకుంఠ వాకిళ్ళు తెరుచుకొని ఉంటాయని వైష్ణవ అలయాలల్లో ఉత్తరద్వారాదర్శనం ఏర్పాటుచేస్తారు. మరొకఅంశం హాలహలం, అమృతం రెండుపుట్టాయి అనిపూరణాలు చెబుతున్నాయి. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకమైన వారి కోసం మహా విష్ణువు వైకుంఠ ద్వారాలు తీయడానికి ప్రతీతి. మరో కథ కృతయుగం లో చంద్రావతి నగరం రాజధాని గా చేసుకొని ముర అనే రాక్షసుడు రాజ్యపాలన చేస్తున్నారు. అతని దూరగాతాలను భరించని దేవతలు విష్ణువును శరణు వేడినారు. విష్ణువు అతన్ని చంపడానికి ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరిక ఆశ్రమంలోని గుహలోకి విష్ణువు ప్రవేశిస్తాడు. ఇదిగమనించి మురసురుడు సాగర గర్భంలో దాక్కుంటాడు. అతన్ని రప్పించేందుకు విష్ణువు నిద్రించినట్లు నటిస్తా డు. ఇదేఅదనుగా భావించి విష్ణువు పై కత్తితో దాడికి ప్రయత్నించగా విద్యుత్ వేగంతో ఒకశక్తి ఉధ్భవించి ముర సురుణ్ణి సంహరిస్తుంది. దేవతలను రక్షించిన ఆ రోజే ఏకాదశిగా అవతరించింది. సుకేతుడు అనే మాహారాజు బాద్రావతి అనే రాజ్యాన్ని పరిపాలిస్తుండేవాడు భార్య గుణవంతురాలు మరియు గృహస్తుధర్మాన్ని చక్కగా నిర్వహిస్తున్న పుణ్య స్త్రీ . కానీ సంతానం లేక పుత్ర కాంక్ష తో ఏన్నోతీర్థాలు తిరుగుతు కొందరు మహర్షులు తపస్సుచేసు కుంటున్నారు అని తెలిసి వారికి తమ వేదనను తెలియ చేస్తారు. వారు మీరుపుత్ర ఏకాదాశి వ్రతాన్ని భక్తితో ఆచరిస్తే పుత్రుడు పుడుతాడు అని చెపుతారు. దాన్ని ఆచరించి దంపతులు పుత్ర సంతానం పొందుతారు. ఇదివైకుంఠ ఏకాదాశి జరుపుకోవడానికి ఉన్న కథలు. సధారణంగా చాలా మంది తిరుపతి వెళ్ళడానికి ప్రయత్నం చేస్తా రు. మన స్థానిక గదుల్లో కూడా ఉత్తర ద్వారా దర్శనం ఏర్పా టు చేస్తున్నారు.

## పాఠశాల ను సందర్శించిన సర్పంచ్- తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిస్కారం







ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

కోయగూడా ఎల్లాపూర్ సర్పంచ్ గా భాధ్యతలు చేపట్టిన నుండి నిత్యం ప్రజల మధ్యే,ప్రజల సమస్యల పరిస్కారం దిశగా ముందుకెళ్తూన్న సర్పంచ్ సరితా, సోమవారం రోజున పప్కాపురం ప్రాథమిక స్థానిక వార్డు మెంబర్ సహాయం తో సందర్శించిన తాను ఉపాధ్యాయుడు, విద్యార్థుల ను కలిసి వారి సమస్యలను అడుగగా వారు ఆట స్థలం,టాయిలెట్స్ పరిశుభ్రంగా గా చెపించండి అనడంతో వెంటనే చెపిస్తానని, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

నీటి సమస్యకు శాశ్వత పరిస్కారం.

కొమురం భీమ్ నగరం లో నీటి సమస్య ఉందని తెలుసుకున్న సర్పంచ్ అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి నీటి సమస్య తీర్చి శాశ్వతంగా చేతి పంపుని ఏర్పాటు చేసి,సోలార్ వ్యవస్థ లైట్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యులున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లో ఒక్కో మరుగుదొడ్డికి నిర్మాణానికి రూ. 52,000

సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి





సంగారెడ్డి జిల్లాలోని 443 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు. గ్రామాల్లో 428 పట్టణాల్లో 10. గ్రేటర్ ఐదు చోట్ల మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్క మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్రం వాటా రూ. 36వేల 400 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 15,600 కేటాయించడం నట్లు వెల్లడించారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వం వెంటనే అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లను నిర్మాణానికి కలెక్టర్ ఉత్తర చేయడంతో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సరిపోను మరుగుదొడ్లు ఉంటాయని ఆమె తెలిపారు. ఇన్ని రోజులుగా పెండింగ్ గా ఉన్న మరుగుదొడ్లు కేంద్రం వాటా రాష్ట్ర వాటా కలిపి ప్రభుత్వం వాటా కేటాయించినట్లు వెల్లడించారు. ఇలాంటి అప్పుడు ప్రతి అంగన్వాడి కేంద్రంలో మరుగుదళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పుకోవాలని ఆమె తెలిపారు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో మరుగుదొడ్లు తప్పకుండా నిర్మిస్తామని తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వాలు సాయం చేయడం మరుగుదొడ్ల విషయంలో అంగన్వాడి కేంద్రాలకు మరింత బాగుపడే విధంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. ముఖ్యమైనవి అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లే అని అలాంటప్పుడు అవి బాగుంటే పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో పని చేస్తున్నటువంటి అందరూ బాగుంటారని ఆమె తెలియజేశారు.

# బాలకృష్ణ నగర్ లో బస్తి బాట -మార్పు కావాలి అరుణ్ అన్న రావాలి





-విజయవంతంగా ముగిసిన ఓటర్ల నమోదు శిబిరం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకుసోమవారం నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు కోరుతున్న వారు అడ్రస్ మార్పులు చేయించుకోవాలనుకునే వారు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బాలకృష్ణ కాలనీ బస్తి బాటలో ఆకారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది ఈ పర్యటనలో ప్రజలు నన్ను వారి ఇంటి బిడ్డలా తమ సొంత తమ్ముడిలా ఆదరించిన తీరు నా మనసును హత్తుకుంది ప్రతి గడపలోనూ ప్రజలు చూపిన ఆత్మీయత ఇచ్చిన భరోసా మరువలేనిది మీరు నాపై చూపినఈఅపారమైన నమ్మకానికి ప్రేమాభిమానాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మీ సమస్యల పరిష్కారానికి మన బస్తీ అభివృద్ధికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని మాట ఇస్తున్నానన్నారు మీ అందరి సహకారంతో ఈ కార్యక్రమం ఎంతో విజయవంతమైంది స్పందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

## తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాకారులు



కామారెడ్డి ,డిసెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగర్గుల్ గ్రామానికి చెందిన యువ హాకీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా, తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్గుల్ గ్రామంలో హాకీ క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా పరికరాల నిమిత్తం సుభాష్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి ఎలాంటి ఆలస్యం లేకుండా క్రీడా పరికరాలను అందజేయడం జరిగింది. సమావేశంలో సుభాష్ రెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగడం తనకు గర్వకారణమని తెలిపారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాదు, క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా హాకీతో పాటు ఇతర క్రీడల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన మౌలిక వసతులు, క్రీడా పరికరాల కల్పనలో ముందుంటామని సుభాష్ రెడ్డి హామీ ఇచ్చారు. యువ క్రీడాకారులు పట్టుదలతో సాధన కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, వారి లో నూతనోత్సాహాన్ని నింపారు.

## గర్గుల్ గ్రామం పంట చేను లో నాటు బాంబు కలకలం



కామారెడ్డి, డిసెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో నాటు బాంబు పేలిన ఘటనలో ఓ కుక్క మృతిచెందగా ఈ ఘటన కలకలం రేపుతోంది. గ్రామస్తుల కథనం మేరకు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మొగుళ్ల సాయాగౌడ్ కు చెందిన పంట చేనులో శనివారం ఉదయం సమయంలో సాయాగౌడ్ తమ్ముడు రామా గౌడ్ నీళ్లు పారించడానికి వెళ్ళాడు. ఆ సమయంలో భారీ శబ్దం రావడంతో వెళ్లి చూడగా ఓ కుక్క తల పగిలి మృతి చెందింది. చుట్టుపక్కల చూడగా పొగ రావడాన్ని గమనించగా నాటు బాంబులు పేలినట్టు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు తమ పంట చేనులో బాంబులు పడేసి ఉండటంతో అది తెలియని కుక్క నోట పట్టుకోవడంతో తలపగిలి మృతి చెంది ఉన్నట్లు అనుమానిస్తున్నారు. తమకు హాని చేయడానికే బాంబులు పడేసి ఉంటారని బాధిత పంట చేను రైతు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ చేనులో బాంబులు పడేసి తమకు హాని కలిగించాలని ప్రయత్నించిన గుర్తు తెలియని వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సాయాగౌడ్ తో పాటు చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు. కాగా పేలుడు ఘటనకు సంబంధించి పోలీసులు విచారణ జరుపుతున్నారు. అడవి పందుల కోసం ఎవరైనా పెట్టి ఉంటారాలేదా కావాలని పెట్టారా అనేది పోలీసుల విచారణలో తేలనుంది.

## మల్కాపూర్ గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభం



సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి ...

.సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామ నూతన సర్పంచ్ పాలకవర్గం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజి ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర యువజన శాఖ అధ్యక్షుడు కోన వేణుగోపాల్ గ్రామాన్ని శుద్ధి చేయడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడే ఈ మనిషి కార్యక్రమాన్ని చేపట్టినందుకు, నిర్మల రెడ్డి వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ మనిషి కార్యక్రమాన్ని చేపట్టినందుకు సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ చేనేత ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు అందరూ మరియు గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చైర్ పర్సన్ నిర్మలారెడ్డి మాట్లాడుతూ మల్కాపూర్ లాంటి విలేజ్ స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభం చేయడం వలన ప్రతి గ్రామంలో ఇలాంటి స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టి ఇలాంటి విష జ్వరాలు రాకుండా మురుగునీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామాలు పరిశుభ్రంగా పరిశుభ్రతకు మారుపేరుగా ఉంటాయని ఆమె తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి విలేజ్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభించాలని ఆమె తెలియజేశారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ



కరీంనగర్ టౌన్,డిసెంబర్29(తెలంగాణ పత్రిక)

మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పశు వైద్య కేంద్రంలో పశు గణన అధికారి ఒలగుత్తుల పోచయ్య ఆధ్వర్యంలో గొర్లు, మేకలకు ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ హాజరై గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా గొర్రె కాపరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈరోజు దాదాపు 1500 గొర్రెలకు, మేకలకు మందు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రె కాపర్ల సంఘం అధ్యక్షులు చుక్క రాజమల్లు, వార్డు మెంబర్లు చుక్క శ్రీనివాస్, నగునూరి సంపత్, కొమ్మగల్ల కవిత-అశోక్, పాదం సందీప్, వీర్ల కొటేశ్వర్, తొంటి ఓదెలు, గ్రామస్తులు అమ్ముల కుమారస్వామి, చుక్క కొండయ్య, కొయ్యడ రంగస్వామి, ఎర్ర కొమురయ్య, తోశీటి ఓదెలు, కూకట్ల రంగస్వామి, పెద్ది శ్రీకాంత్, బండారి మల్లేష్, రాపాక రమేష్, పిట్టల రంగస్వామి, కాల్వ ఓదెలు, కాల్వ లక్ష్మయ్య, ఆఫీస్ సవార్డినేటర్ వి. మల్లయ్య, గొర్రె కాపర్ల సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం విజయవంతం చేయండి

-బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు




కోదాడ: డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక)

భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 తేదీ 2 - 1- 2025 న తెలంగాణ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించింది. ఆ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. అదేవిధంగా ప్రతి సంవత్సరం జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న మహిళ ఉపాధ్యాయురాలను సన్మానించాలని ఆయన కోరారు. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నంగావ్ గ్రామంలో జన్మించారు. తొలిసారిగా బాలికల పాఠశాల స్థాపించి, మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉద్యమ శీలి సావిత్రిబాయి అని ఆయన తెలిపారు. స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కుల సాధన కోసం, నిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు పునరంకితం కావాలని రాములు పిలుపునిచ్చారు.

## మామడ మండల ప్రజలకు ముఖ్య గమనిక

-ముగింపు సంవత్సరానికి మాత్రమే జీవితానికి కాదు

మామడ మండల్ రిపోర్టర్ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక



నిర్మల్ జిల్లా మామడ మండల ప్రజలకి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి అశోక్ తెలియజేయునది ఏమన గా డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ పద్ధతిగా ఎవరి ఇళ్లల్లో వారు జరుపు కోవలేను. బహిరంగా ప్రదేశాల్లో, రోడ్లపై జరుపుకోవడం నిషేధం. అదే విదంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదు. 31 డిసెంబర్ రోజున రాత్రి ముఖ్యమైన ప్రదేశాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయబడును. దీనికి మండల ప్రజలు అందరూ సహకరించగలరు.

## దిమ్మదుర్తి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

-పాపన్న పోరాట స్ఫూర్తి తో రాజ్యాధికారం సాధిధాం మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్

మామడ మండల్ రిపోర్టర్ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక





ఈరోజు నిర్మల్ జిల్లా మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో దిమ్మదుర్తి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత రెవిల్లి శ్రీనివాస్ గౌడ్ వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కార్యదర్శి అనుపురం వెంకట రమణ గౌడ్, రాష్ట్ర నాయకులు పొన్నం సురేందర్ గౌడ్, పడాల రాజేందర్ గౌడ్, తీగేల వెంకట్ గౌడ్, కొండ బాల గౌడ్, గ్రామ సర్పంచ్ అల్లెపు లక్షణ్, పాల్గొన్నారు. అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ:- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 300 సంవత్సరాల క్రితమే దళిత బహుజనులకు రాజ్యాధికారం కోసం సయుధ పోరాటం చేసిన యోధుడు పాపన్న అన్నారు పాపన్న పన్నుల నిరకరణ, రాజ్యాహింసకు వ్యతిరేకంగా, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు అన్నారు. ఈ దేశంలో మొట్టమొదటి సారి మొగలు పాలకుల మెడలు వంచి బహుజనులకు రాజ్యాధికారం సాదించిన విప్లవ వీరుడు పాపన్న అన్నారు. పాపన్న పోరాట స్పోర్తి తో గౌడ కులస్తులు గీత కార్మికులు బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు రాజ్యాధికారం ద్వారానే అన్ని రంగాలలో బహుజనులకు సమన్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దీ=హా నిర్మల్ ఇంచార్జీ కొరోపల్లి రాంకిషన్ రెడ్డి, జిల్లా నాయకులు వీ రామకృష్ణ గౌడ్, యాగండ్ల దశ గౌడ్, పిచర శ్రీనివాస్ గౌడ్, గోప నాయకులు మల్కాగౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్, అయ్యన్న గౌడ్, గణేష్ గౌడ్, జిల్లా నాయకులు కోరుకొప్పుల గంగాగౌడ్, అల్లకొండ రత్న గౌడ్, ఖ రాజేశ్వర్ గౌడ్, = నర్సాగౌడ్,ౄ కొండా గౌడ్, పకాల చంద్ర శేఖర్ గౌడ్, హన్మగౌడ్, మేడి నారగౌడ్, గంగాధర్ గౌడ్, ఖ హనుమగౌడ్ రాజేశ్వర్ గౌడ్, లతో పాటు జిల్లా లోని గౌడ్ కులస్తులు గీత కార్మికులు పాల్గన్నారు వందలాది మంది గౌడ కులస్తులు పాల్గొన్నారు. ప్రారంభానికి ముందు దిమ్మదుర్తి గ్రామంలో గౌడ కులస్తులు గీత కార్మికుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## జగిత్యాల సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 29



జగిత్యాల సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఘటన కలకలం రేపింది. సైబర్ క్రైమ్ కేసులో రిమాండ్‌లో ఉన్న నిర్మల్ జిల్లా వాసి కొత్వల్ కృష్ణ కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.జైల్లో ఉన్న సమయంలో ఈ రోజు ఉదయం సుమారు 8 గంటల సమయంలో కృష్ణకు తీవ్ర గుండెనొప్పి రావడంతో అప్రమత్తమైన జైలు సిబ్బంది వెంటనే అతడిని జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో కొద్దిసేపటిలోనే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు.ఘటనపై జైలు అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలుస్తోంది.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

-హద్దు మిరితే చర్యలు తప్పవు

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి మండల పత్రిక ప్రతినిధి డిసెంబర్ 29,



మొగుడంపల్లి మండలంలోని చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల రక్షణ ముఖ్యమైనది అని 29.12.2025 నాడు కొన్ని నిబంధనలను జారీ చేశారు . ముఖ్యంగా హైవేల పైన , రోడ్ల పైన కేక్ కటింగ్ చేయరాదు , హోటల్స్ మరియు రెస్టారంట్స్ వారు సమయపాలన పాటించాలి , ఈవెంట్లలో డ్రగ్స్ లేదా ఇతర నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది , డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దు మరియు జైలు శిక్ష తప్పదు. నగరం అంతటా ప్రత్యేక తనిఖీ బృందాలు ఉంటాయి, ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, అతివేగం మరియు సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేస్తాము, వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ (గాఎజు ఎముఎం) నిఘా ఉంటుంది, అత్యవసర సమయంలో ఏదైనా సాయం కోసం వెంటనే డైల్ 100 లేదా 112 కి కాల్ చేయండి. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని, మరియు ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## న్యూ ఇయర్ వేడుకల పై జహీరాబాద్ పోలీసుల సూచన

-డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలుకే

తెలంగాణ పత్రిక జహీరాబాద్ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 29,




నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల మార్గదర్శకాలు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల రక్షణ కోసం తేది : 29.12.2025 నాడు జహీరాబాద్ పట్టణ యస్ ఐ కె . వినయ్ కుమార్ కొన్ని నిబంధనలను జారీ చేశారు . ముఖ్యంగా హైవేల పైన , రోడ్ల పైన కేక్ కటింగ్ చేయరాదు , హోటల్స్ మరియు రెస్టారంట్స్ వారు సమయపాలన పాటించాలి , ఈవెంట్లలో డ్రగ్స్ లేదా ఇతర నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది , డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దు మరియు జైలు శిక్ష తప్పదు. నగరం అంతటా ప్రత్యేక తనిఖీ బృందాలు ఉంటాయి, ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, అతివేగం మరియు సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేస్తాము, వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ నిఘా ఉంటుంది, అత్యవసర సమయంలో ఏదైనా సాయం కోసం వెంటనే డైల్ 100 లేదా 112 కి కాల్ చేయండి. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరుతూ మరియు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తేలియజేసినారు.

## బీరంగూడ గుట్టకు వెళ్లే మార్గంలో చెత్త కుప్పలు భక్తులకు తీవ్ర ఇబ్బందులు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చేరే మార్గాల్లో ఒకటైన బీరంగూడ అంబేద్కర్ కాలనీ నుంచి గుట్టపైకి వెళ్లే రహదారి చెత్త కుప్పలతో నిండిపోయి, భరించలేనంతగా తీవ్ర దుర్వాసన వ్యాపించింది. పరిసర ప్రాంతాల కొందరు నిర్లక్ష్యంగా చెత్తను ఈ మార్గంలో పడేయడం వలన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వామివారి దర్శనానికి వెళ్ళే భక్తులు కూడా అపరిశుభ్ర వాతావరణం వల్ల ఇబ్బందులు పడ్డారు. చెత్త కుప్పల కారణంగా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత సమస్యలు నెలకొని ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు, స్థానికులు అమీన్పూర్ జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించడంతో పాటు, చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ఈ పవిత్ర మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, నిరంతర పర్యవేక్షణతో శాశ్వత పరిష్కారం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 12, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 25 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం గాయత్రి మాత దేవాలయం ఉప ఆలయముల సముదాయం

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 28 తెలంగాణ పత్రిక

శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయ ప్రధాన ఆలయం శివాలయం రెండు ఉప ఆలయాలు గణేష్ ఆలయం సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం రాతి కట్టడంతో కృష్ణ శిల రాతితో నిర్మాణం చేపట్టాలని ఆలయకమిటీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 18/11/2025 నాడు ఆలయకమిటీ ఆధ్వర్యంలో స్థపతి సంజయ్ సమక్షంలో కాంట్రాక్టర్ సురేష్ కు ప్రధాన ఆలయం శివాలయం రెండు ఉపఆలయాలు పూర్తి ఆలయాల నిర్మాణం గోపురం శిఖరం మొత్తం కృష్ణశిల రాతితో నిర్మాణం పూర్తి చేయాలని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగుల రమేష్ గౌడ్ కోశాధికారి అమృత్ రావు ముఖ్యసలహాదారులు శంభు ప్రసాద్ గోనె అంజయ్య ముదిరాజ్ వై.సుబ్బారావు ఉపాకోశాధికారి ఆడెపు అంజయ్య ఉపాధ్యక్షులు చాతరాసి సిద్ధిరాజు రామచర్ల బాలరామ్ మాస శేఖర్ గోపాల్ రెడ్డి కార్యదర్శులు కొంగరి రామచందర్ కావాలి నర్సింహ్మా, గూడ శ్రీశైలం గుర్రాల మల్లేష్ వెంద్యుల వీరారెడ్డి కొంపల్లి రవీందర్ సీకూరి కృష్ణ ముదిరాజ్ ఆలయ పూజారి ఉదయ్ శర్మ ఆలయకమిటీ సభ్యులందరి సమక్షంలో ఆలయ నిర్మాణ ఖర్చు పూర్తి వ్యయంతో 1,90,00,000/- రూ.. ఒక కోటి తొమ్మిబై లక్షలకు ఇవ్వడం జరిగింది అందుకు ఆదివారం రూ.10,00,000/- లక్షలు అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పైడిపాల గౌరయ్య దండు అంజయ్య ఎర్ర యాదగిరి దేవుల పురుషోత్తం మడిపడిగే శ్రీనివాస్ ఇంద్రరాల రమేష్ జమ్మల భాస్కర్ రెడ్డి ఉమేష్ సింగ్ దివిటి రామరాజు బి.వేంకటేష్ యాదవ్ శ్రీకాంత్ చారి తాటి రాజు శ్రీనివాస్ చారి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శనగర్ కాలనీలో పొంగుతున్న డ్రైనేజీ

**-సమస్యను పరిష్కరించాలని అధికారులతో మాట్లాడిన బీజేవైఎం నాయకుడు తెలంగాణ సంపత్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

చిలుకనగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలో ఎన్ ఎస్ స్కూల్ దగ్గర డ్రైనేజీ విపరీతంగా పొంగుతుండడంతో ఓ పాటు పరిసర ప్రాంతాలకు దుర్గంధ వాసన తో ప్రజలు తట్టుకోలేకపోతున్నారని ఆదర్శ్ నగర్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తెలుపడం జరిగింది



# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సౌకర్యాల కోసం కలెక్టర్ కు వినతిపత్రం

**-ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 29

జగిత్యాల అర్బన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు సౌకర్యాల కల్పన కోసం ప్రజావాణిలో కలెక్టర్ ని కలిసారు.డబుల్ బెడ్ రూమ్ కాలనీలో స్మశానం, వాటర్,బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ కి వినతి పత్రం అందించారు.స్పందించిన కలెక్టర్ సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బొల్లారపు స్వామి,ఎండి ఖలీల్, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణం అంతా డొల్లె!








**-మహిళలు ధరించే చీరలతో నిర్మాణాలు?**
**-వైబ్రేషన్ ఉన్న వినియోగించిన వైనం!**
**-అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్ ఆదిపత్యం!**
**-గ్రామాలలో చోటామోటా రాయుళ్ల జోరు?**
**-పర్యవేక్షణ అధికారులు కనిపించట్లేదు అంటున్న ప్రజలు!**

అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని వినాయకపురం గ్రామం నందు ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ నిధులు ద్వారా నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం అంతా డేల్లె! అని తేటతెల్లమవుతుంది. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు కాంట్రాక్టర్లు మింగేందుకు కంకణం కట్టి నాసురకం ఇసుక సిమెంటు వంటి మెటీరియల్ తో నిర్మిస్తున్నారు. వీటిని పర్యవేక్షణ చేసే అధికారుల సైతం నిర్మాణ దిశలో లేకపోవడంతో కాంట్రాక్టర్ల ఇష్టా సారంగా మారుతున్నారు. గ్రామానికి అతి సమీపంలో వాగులు ఉండటంతో ఉచితంగా దొరికే ఇసుకను అధికంగా వాడటం జరుగుతుందని గ్రామస్తులు సైతం మండిపడుతున్నారు. ఇటువంటి నిధులు వినియోగం సందర్భంలో పంచాయతీరాజ్ శాఖ సంబంధించిన అధికార పర్యవేక్షణ తప్పనిసరి! కానీ ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టణం మరియు పల్లెలకు చెందిన చోట మోటా రాయుడు కాంట్రాక్టర్ అవతారం ఎత్తి వారి ఇష్టానుసారంగా నడుచుకోవడం గ్రామాల్లో సంచలన సృష్టిస్తుంది. సిసి రోడ్ల నిర్మాణంలో మహిళలు ధరించే చీరలతో నిర్మించటం గ్రామంలో భారీ స్థాయిలో చర్చ నియాంశంగా మారింది. కాంక్రీట్ దృఢంగా మారెందుకు ఉపయోగించే వైబ్రేషన్ (దృఢత్వాన్ని కల్పించే సాధనం) మిషన్ నామకే వాస్తు లాగా సంఘటన స్థలంలో ఏర్పాటు చేయడం జరిగిందే తప్ప వాటిని వినియోగించే పరిస్థితి కనిపించడం లేదని ఆయా గ్రామాల్లో ప్రజలు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు.

**కూలీలే సుతార్ మేస్త్రుల్లు**

సీసీ రోడ్ల నిర్మాణం జరిగే సందర్భంలో సిమెంటు పనులపై అవగాహన కలిగిన మేస్త్రుల ద్వారా సిసి రోడ్లు నిర్మాణం కొనసాగించాలి! కానీ కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన చోటామోటా రాయుళ్ల కాంక్రీట్ పోస్తే హమాలీలు ద్వారా మేస్త్రీల అవతారం ఎత్తి పనులు చేయించడం గ్రామంలో సంచలనం సృష్టిస్తుంది. ఇటువంటి రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్న హమాలీలు తమకు నచ్చిన రీతిలో నిర్మాణం కొనసాగిస్తున్నారని తప్ప కొలతల ప్రకారం గాని నిబంధన ప్రకారం గాని చేసిన దాఖలాలు ఇవ్వని గ్రామానికి చెందిన కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**మానవులు ధరించే చీర కీలక పాత్ర?**

సీసీ రోడ్ల నిర్మాణం జరిగే సందర్భంలో ప్రతి సాధనం ఒక ఆయుధమే! అటువంటి సందర్భంలో (లెవెలింగ్) సమానం గా రోడ్డు నిర్మాణం జరిగే సందర్భంలో చెక్కతో కూడిన బద్దలు కీలకంగా పనిచేస్తుంటాయి. సీసీ రోడ్ల నిర్మాణంలో మచ్చుకైనా కనపడని అటువంటి ఆయుధాలు లేకుండానే నిర్మాణాలు కేవలం మహిళలు ధరించే చీరల ద్వారా నిర్మాణం కొనసాగిస్తున్నారంటే అటువంటి సీసీ రోడ్లు ఎంత దృఢంగా ఉంటాయో ఆ అధికారులకే తెలియాలంటే ప్రజలు విమర్శిస్తున్నారు.

**స్థానిక వాగుల్లో దొరికే ఉచిత ఇసుకే కాంట్రాక్టర్ ఆదాయం వనరు?**

గ్రామానికి అతిశమీపంలో ఖమ్మంపాడు వాగులోని ఉచితంగా ఇసుక దొరకటంతో ఎటువంటి అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ సుమారు నాలుగు ఐదు ట్రాక్టర్ల ద్వారా భారీగా మట్టితో కూడిన ఇసుకను తరలించి సిసి రోడ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. దానికి ప్రభుత్వం నిబంధన ప్రకారం టెండర్లు వేసే ప్రక్రియలో ఇసుకకు కూడా ప్రభుత్వం ధర చెల్లించినప్పటికీ కాంట్రాక్టర్లు మాత్రం స్థానిక చోటామోటా లీడర్లతో కుమ్మక్కై స్థానికంగా దొరికే ఇసకలపై కన్నేసి తమ వాహనాల ద్వారా తరలించి వేల మెట్రిక్ టన్నుల ఇసుకను దొంగలించి నిర్మాణం కొనసాగిస్తున్నారు.

**ఏజెన్సీలో మాకు ఎదురేలేదు ? చోటా మోటా నాయకులు**

వందల మీటర్ల సిసి రోడ్ల నిర్మాణాలలో జరుగుతున్న గురించి ఏ ఒక్కరు మాట్లాడిన ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులు చేయటమే చోటామోటా లీడర్ల పనిని తెలుస్తుంది. ఎటువంటి అధికారులు కానీ ఎటువంటి యువతలు కానీ సీసీ రోడ్లపై పన్నెత్తే మాట గాని విచారణ జరిపే సందర్భంగా ఉండనీకుండా అధికార పార్టీ బలంతో చోటామోటా నాయకులు వ్యవహరిస్తున్నారంటే వారు వెనుక ఉన్నది ఎవరు? వీరిని కాపాడుతున్నది ఎవరు?అన్న సందేహాలు సైతం ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. గ్రామాలలో కోట్ల రూపాయల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ల ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్ల నిర్మాణం అంతా డేల్లే! అని కనిపిస్తున్న అధికారులు మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారో! వారి వెనుక ఉన్న అంతర్గత రహస్యం ఏమిటో? ఆ పరమాత్ములకే తెలియాలంటే గ్రామంలో ప్రజలు భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చోటామోటా నాయకులు చేస్తున్న సిసి రోడ్లపై పూర్తి విచారణ కొనసాగిస్తే భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.

# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగపురి బాల్ రాజు గౌడ్ ను సన్మానించిన డాక్టర్ గణేష్ గౌటే

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచిగా నాగపురి బాలరాజ్ గౌడ్ నూతనంగా ఎన్నికయ్యారు ఆయనని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వారిని శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గణేష్ గౌటే శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోనీ ప్రధాన సమస్యలు గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో గల హై లెవెల్ బ్రిడ్జి నర్మల కోళ్లమద్ది మధ్యలో గల బ్రిడ్జిల తో పాటు కొత్తపల్లి ఎల్లమ్మ నుండి శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు కోసం మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు పనులు పూర్తి చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని వాటికి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ సహకరించాలని కోరారు గంభీరావుపేట మండలం జిల్లాల తోపాటు రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం బాగుంటుందని తద్వారా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండగలుగుతామని తెలిపారు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి దిశగా గ్రామాలలోని గ్రామపంచాయతీ పాలకవర్గాలు పనిచేయాలని కోరారు ఆయన వెంట బీజేవైఎం సిరిసిల్ల నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పెద్దరి పర్సాగౌడ్ ఉన్నారుం

# అసెంబ్లీ ముట్టడి వెళ్తున్నారని ఆశా వర్కర్ ల ముందస్తు అరెస్ట్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఆశ వర్కర్లకు రావాల్సిన లిప్రాసి ఇతర సర్వేల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని హైదరాబాద్ లోని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే ముందస్తు సమాచారంతో మండల ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ 18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజాస్వామ్య బద్దంగా మా డిమాండ్లు నెరవేర్చాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సమయంలో మమ్మల్ని అరెస్టు చేయడం విడ్డురమని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వసుధ, కరుణ, రేణుక, స్వరూ, జ్యోతి, స్వప్న, రాణి తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ



చందూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 29

చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్. సోదరుడు బిగ్ టీవీ జర్నలిస్ట్ బోయపల్లి రమేష్, తండ్రి ఇటీవల గుండె పోటుతో మరణించారు. పితృవియోగం కలిగిన వారి కుటుంబ సభ్యులను సోమవారం హాలియా సి ఐ సతీష్ రెడ్డి, స్థానిక మీడియా మిత్రులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. సురేందర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించ్చారు.ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమం లో బొడ్డు సతీష్ గౌడ్, కురుపాటి శ్రవణ్, బోయపల్లి రమేష్, గంట శ్రీనివాస్, సంగెపు మల్లికార్జున్,కర్నాటి వెంకటేష్, జక్కలి నాగరాజు, మొగుదాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఉపసర్పంచ్ వార్డు సభ్యులు చేరిక



భిక్కనూరు,డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలం లోని పెద్దమల్లారెడ్డి నుండి స్థానిక ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులు స్వతంత్ర అభ్యర్థి ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, గిజివెల్లి మాధవ రెడ్డి,బి,ఆర్,ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు కంతి వసంత నర్సింలు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని చేరారు, ఈ క్రమంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, నట్ట లింగం,బుడ్డ సుగుణ సత్తయ్య లను సన్మానించారు, ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో టి,పి,సి,సి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బాలగోని రాజగౌడ్, సురేందర్ రెడ్డి,పిల్లి సంతోష్, ఎల్లం రెడ్డి, పుట్ట బాలు, కాశగోని స్వామిగౌడ్,వెంకట స్వామిగౌడ్,ఈశ్వర్ రెడ్డి, బాబాగౌడ్, బొంది గణేష్, తిరుమలయ్య,నర్సింలు, రమేష్ గౌడ్, చలిమేడబాబు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు గ్రామపంచాయతీ

### పారిశుధ్య కార్మికులకు బ్లాంకెట్ల పంపిణీ



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి లోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు మరియు గ్రామంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి పేదలకు కూసుమంచిలోని గ్లోబల్, రెయిన్బో స్కూల్ జె.వి.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎండి రషీద్ అహ్మద్ జ్ఞాపకార్థం. సోమవారం బ్లాంకెట్లను పంపిణీ. గ్రామపంచాయతీ కార్మికులకు గ్లోజులు, మాస్కు లను అందించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ శ్రీమతి కొండ కృష్ణవేణి ,రషీద్ అహ్మద్ సతీమణి షాహిదా బేగం, కూతురు నాజియా గ్రామపంచాయతీ కార్యదర్శి రాళ్ల బండి నీరజ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## 'ఇంటర్ లింకింగ్'తో విద్యుత్ అంతరాయాలకు చెక్

- ప్రకృతి వైపరీత్యాల వేళలోనూ నిరంతర సరఫరా

-ఒక సబ్ స్టేషన్ ఆగిపోయినా మరొక దాని ద్వారా విద్యుత్

-కామారెడ్డి సర్కిల్ ఎస్.ఈ. ఆర్. రవీందర్ వెల్లడి

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని కామారెడ్డి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఈ ఆర్. రవీందర్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'ఇంటర్ లింక్ లైన్' వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే, ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా మరో 33/11 కె వి సబ్ స్టేషన్ నుండి లేదా మరో 33 కె వి లైన్ నుండి అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ అంతరాయ సమయం తగ్గిందని ఎస్.ఈ. తెలిపారు. కామారెడ్డి సర్కిల్ పరిధిలో 134 (33/11 కె వి) సబ్ స్టేషన్లలో మరియు 5 (33 కె వి) లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన 5 సబ్ స్టేషన్లు, 6 (33 కె వి) లైన్ల పనులు స్పష్టమైన ప్రణాళికతో వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.భవిష్యత్తులో వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## శిలాపలకాల రాజకీయ నాటకం. వేముకుంట బస్తిలో అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 29, (తెలంగాణ పత్రిక)

వేముకుంట బస్తి, సత్య ఎనక్లేవ్ కాలనీలో కోటి రూపాయల అభివృద్ధి పనుల పేరుతో ఏర్పాటు చేసిన శిలాపలకాలు ఇప్పటికీ పనుల రూపం దాల్చకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. సుమారు సంవత్సరం క్రితం ఏర్పాటు చేసిన శిలాపలకాలకు నేటికీ నిధులు విడుదల కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఈ పరిస్థితిలోనే తాజాగా మరో శిలాపలకం ఏర్పాటు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ముందు అభివృద్ధి పేరుతో శిలాపలకాలు ఏర్పాటు చేసి ఓట్లు పొందాలన్నదే లక్ష్యంగా ఈ బూటకం కొనసాగుతోందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో వంద కోట్లకు పైగా నిధులకు సంబంధించిన శిలాపలకాలు ఉన్నా, ఒక్క పని కూడా పూర్తికాలేదని తెలిపారు. అధికారులను ప్రశ్నిస్తే తమకు సంబంధం లేదని సమాధానం ఇవ్వడం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. బస్తివాసుల ఫిర్యాదు మేరకు పాత శిలాపలకాలను పరిశీలించిన బొబ్బ నవత రెడ్డి, వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బస్తివాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ పరనంది, సలీం, గౌస్, కృష్ణమూర్తి, రాఘవరావు, విజయ్, సత్యనారాయణ, మొయినుద్దీన్, జహంజర్, ఖాళీళ్, జలీల్, అలీం, రౌఫ్, అబ్దుల్, హైమద్, మోసిన్, మల్లేష్, మజీద్, ఉపేందర్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన...జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

-వీకెండ్ డెస్టినేషన్ గా ములుగు జిల్లా.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



పర్యాటక శాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ గా చెయ్యడానికి ఔత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడానికి ఈ పోటీని నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో విడుదల చేశారు. రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, పాండవుల గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు'గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.

వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....

వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50-250 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీలకు ఆహ్వానం

రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ పోస్టర్ ను విడుదల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ, డి పి ఆర్ ఓ రఫిక్ , టూరిజం ఇన్ఫర్మేషన్ ఎస్ స్టంట్ కుసుమ సూర్య కిరణ్ పాల్గొన్నారు.

## భిక్కనూరులో మారుతున్న రాజకీయ సమీకరణాలు

-కాంగ్రెస్‌లో చేరిన 9వ వార్డు సభ్యుడు గజ్జె వేణు

భిక్కనూరు, డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. భిక్కనూరు గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు గజ్జె వేణు సోమవారం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. షబ్బీర్ అలీ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రోజుల్లోనే ప్లేటు ఫిరాయింపు.. చర్చనీయాంశంగా మారిన నిర్ణయం!

గజ్జె వేణు రాజకీయ నిర్ణయం ఇప్పుడు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. కేవలం రోజుల క్రితమే ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే, రెండు వారాలు గడవకముందే తిరిగి అధికార పార్టీ కండువా కప్పుకోవడం స్థానికంగా చర్చకు దారితీసింది. పట్టణ కేంద్రంలో రాజకీయాలు వేడెక్కిన తరుణంలో, ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాజకీయ నాయకులు ప్రజలు సైతం ఊహించలేకపోయారు. "రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు" అనే మాటకు ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



ఈ చేరిక కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో బల్యాల రేఖా సుదర్శన్ (సర్పంచ్)దుంపల మోహన్ రెడ్డి (ఉపసర్పంచ్) అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి (ఆలయ కమిటీ చైర్మన్) సీనియర్ నాయకులు గజ్జె నాగులు, గంగల భూమయ్య, నర్మల రామచంద్రం, మద్దూరి రవి. యువజన విభాగం మండల అధ్యక్షుడు శ్రీరాం వెంకటేష్, లింగాల రాజబాబు, నీల ఆంజనేయులు, సాజిద్, కర్నాల శ్రీను, మణికంఠ తదితరులు ఉన్నారు. అధికార పార్టీలో చేరడం ద్వారా వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి లక్ష్యంగా ముందుకు సాగాలి

- ఖమ్మం మహిళల కబడ్డీ జట్టును అభినందించిన దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన ఖమ్మం జిల్లా మహిళల జట్టు మరింత మెరుగైన ఆటతీరుతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడా ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా మహిళల జట్టు స్త్రీల విభాగంలో తృతీయ బహుమతి సాధించి కాంస్యంతో నిలిచింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్రాన్ని దాటి జాతీయ స్థాయిలోనూ ఖమ్మం క్రీడాకారిణులు సత్తా చాటగలరని అన్నారు. అదేవిధంగా డీ వై ఎస్ వో తుంబూరు సునీల్ రెడ్డి కూడా అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు, జట్టు కోచ్ శివ జ్యోతి, మేనేజర్ శ్రీనుతో పాటు కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జట్టును అభినందించారు.

# కరాటే నుంచి కరుణ వరకు ఖమ్మం వాసుల సేవాభావానికి గౌరవం

తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా వాసుల సేవాభావానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. సామాజిక సేవ, విద్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖులకు ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవారత్న అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లాకు మరింత ప్రతిష్ఠ తీసుకొచ్చే విధంగా నిర్వహించనున్నారు. ఖమ్మం పట్టణం రమణ గుట్ట ఏరియాకు చెందిన కరాటే వేణు కరాటే రంగంలో చేసిన విశేష సేవలతో పాటు, సమాజ సేవలో చూపిన అంకితభావానికి గాను సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. యువతకు కరాటే శిక్షణ ఇస్తూ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆయన, మరోవైపు ఖమ్మం జిల్లాలోని అనాధ పిల్లలకు అన్నదానం, బట్టల పంపిణీ, పేదలకు ఆర్థిక సహాయం, అవసర సమయంలో అండగా నిలబడటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన ఈ మానవతా సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు కరాటే వేణును సేవారత్న అవార్డుతో సత్కరించనున్నారు. అలాగే ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా పేదల పట్ల అపారమైన మానవతాభావంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, అనాధ శరణాలయాలకు సహకారం అందించడం, చిన్న



పిల్లల సంక్షేమానికి తోడ్పాటు అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి మానవ సేవే మాధవ సేవ అన్న భావనను ఆచరణలో చూపిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ఉషోదయ ఫౌండేషన్ వారు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిని కూడా సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించనున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవ నుండి హనుమంతరావు గ్రంధాలయం, గాంధీనగర్, విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, అవార్డు గ్రహీతలు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉషోదయ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజ హితానికి అంకితమై సేవలందిస్తున్న వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి ఇలాంటి సేవాభావంతో ముందుకు వస్తున్న వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# చెత్తాచెదారం బోధన్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. డిసెంబర్ 29.

నిజామాబాద్ జిల్లా. బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డు ప్రధాన రహదారిలో హనుమాన్ మందిరం షార్బతి కెనాల్ వెళ్లే మార్గమధ్యంలో మూతపడిన బీసీ బాలికల వసతి గృహ ప్రాంగణం చెత్త చెదారంతో నిండిపోయి కంపు కొడుతుంది దాని వెంట వెళ్లే విద్యార్థులకు ప్రజలకు వాసనతో తల పట్టుకుంటున్నారు బాలికల వసగృహం మూతపడడంతో ఆ సాంఘిక కార్యకలాపాలకు చే త్త పరవేయడానికి కేంద్రంగా మారింది వ్యర్థాలు నుంచి వచ్చే దుర్గంధ వాసనతో దారి వెంటనే వచ్చే ప్రజలు వాసనతో తల పట్టుకుంటున్నారు. పక్కనే మాతృశ్రీ స్కూల్ ఉండడం అక్కడ ఉన్న విద్యార్థుల



తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనునిత్యం ప్రజలు తిరుగుతూ ఉండే ఈ ప్రాంతం




అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు వెంటనే అక్కడ ఉన్న శు భ్రం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తిప్పాయపల్లి మీదుగా వేములవాడకరీంనగర్ బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

-టీ.జీ.ఆర్టీసీ డిపో మేనేజర్‌కు
గ్రామ పాలకవర్గం వినతి

కొడిమ్యాల డిసెంబర్ 29. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ల్యాగల రాజేశం పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల తరపున టీ.జీ.ఆర్టీసీ వేములవాడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.వేములవాడ నుంచి సాత్రాజ్‌పల్లె, వట్టెంల, ఫాజల్‌నగర్, నల్లగొండ, తిప్పాయపల్లి, మల్కాపూర్, మల్లాపురం మీదుగా గంగాధర నుంచి కరీంనగర్ వరకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.గతంలో తిప్పాయపల్లి మీదుగా వేములవాడ నుంచి కరీంనగర్ వరకు బస్సు నడిచేదని, మధ్యలో ఆ సౌకర్యాన్ని నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తిప్పాయపల్లి గ్రామ పాలకవర్గం డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లింది.ముఖ్యంగా విద్యార్థులు విద్యా సంస్థలకు, ప్రజలు ఆసుపత్రులు ఇతర అవసరాల కోసం ప్రయాణించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామ ప్రజల సౌకర్యార్థం మానవతా దృక్పథంతో స్పందించి బస్సు సౌకర్యాన్ని తిరిగి ప్రారంభించాలని తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్



ల్యాగల రాజేశం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తిప్పాయపల్లి సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి






నర్సంపేట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

మాజీ సర్పంచ్ లు పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీముట్టడి కార్యక్రమములో భాగంఘ అసెంబ్లీ ముందు మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర జాక్ ప్రధాన కార్యదర్శి మోడెం విద్యాసాగర్ ను పలువురు సర్పంచ్ లను అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీస్ లు అసెంబ్లీకి వెళ్లే మంత్రులు ఎమ్మెల్యేల్లారా మా తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మనస్థాపానికి గురై సర్పంచులు చలో అసెంబ్లీ బాటబట్టి అసెంబ్లీ ముట్టడించే సందర్భములో అసెంబ్లీ ముందు పోలీస్ లు అరెస్ట్ చేసి అఫజల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు అని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మోడెం విద్యాసాగర్ అన్నారు కొంత మంది సర్పంచులను హైదరాబాద్కు చేరుకోకుండా కట్టుదిట్టంగా వివిధ మండలాల్లో పోలీసులు అర్ధరాత్రి తాజా మాజీ సర్పంచ్లను అరెస్టు చేస్తున్నారు ఇది అన్యాయం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసి దేశానికి ఆదర్శంగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దినారు అలాంటివారు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ప్రభుత్వం కనీసం పెండింగ్ బిల్లులపై స్పష్టత ఇవ్వక కనీసం ప్రభుత్వం జ్ఞాపకం చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో తాజా మాజీ సర్పంచుల పై కక్ష సాధింపు చెర్యలు ఎందుకు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు,రాంపాక నాగయ్య కేశ బోయిన మల్లయ్య వరంగల్ నుండి రవీందర్రావు, సిద్దిపేట నుండి నెమలి సుభాష్ గౌడ్ సూర్యాపేట యాకూబ్ నాయక్ అరవింద్ రెడ్డి, పాలకుర్తి సదానందం,బోట్ల రవీందర్,సుధాకర్ గౌడ్, గంఘాదర్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

-బోధన్ లయన్స్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 29.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బోధన్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి మోతిబిందు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వప్న గ్రామ సర్పంచ్ పుప్పల గంగారం ఉప సర్పంచ్ వడిత్య కమలబాయి వార్డు మెంబర్ వజంత గ్రామ పెద్ద పుప్పల పెద్ద సైదయ్య దత్తాత్రి బోధన్ కంటి వైద్యులు సతీష్ కుమార్ క్యాంప్ ఇంచార్జ్ హన్మంత్ రావు అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ఆశా వర్కర్లు పంచశీల రేఖ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

# రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

-కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు,
2వ సారి 10 వేల రూపాయల జరిమానా
-కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )



రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా
# తుంగ కనకయ్య

నంగునూరు, డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక):



నంగునూరు మండలంలోని కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది తుంగ కనకయ్య కేంద్ర ప్రభుత్వం తరుపున సిద్దిపేట జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ చట్ట, న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ అఫైర్స్ కు చేసిన సీనియర్ న్యాయవాది ఉత్తర్వులు జారీ చేశారు. మూడు సంవత్సరాల పాటు జిల్లా పరిధిలోని న్యాయస్థానాల్లో కేంద్ర ప్రభుత్వం తరపున ఆయన వాదనలు వినిపిస్తారు. న్యాయవాద విద్యను అభ్యసించిన తుంగ కనకయ్య న్యాయవాదిగా సిద్దిపేట కోర్టులో 1992 వ సంవత్సరంలో ప్రాక్టీస్ ప్రారంభించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేశారు. సివిల్, క్రిమినల్ వకీలుగా పేరు పొందారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ వరకు ఎదిగిన తుంగ కనకయ్యను నంగునూరు మండల నాయకులు,ప్రజలు అభినందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ లీగల్ సెల్ కు తుంగ కనకయ్య ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# జాతీయ గణిత దినోత్సవం.



కోదాడ : డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక

జాతీయ గణిత దినోత్సవం 2025 సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని గుర్తు చేసుకుని సోమవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు తెలంగాణ గణిత శాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ 10,వ తరగతి విద్యార్థిని కట్టెకోల పూజ మండల స్థాయి పోటీలో ద్వితీయ బహుమతి జిల్లా స్థాయిలో 4వ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయురాలు ఎస్.జీవని, మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని పూజను అభినందించి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ.

- రాష్ట్రస్థాయికి ఎంపిక
- టాలెంట్ టెస్టులతో గణిత సామర్థ్యాలు మెరుగుదల




కోదాడ : డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో దశరథ ఫౌండేషన్ వారి సౌజన్యంతో కోదాడ డివిజన్ నందు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ జరిగింది. టాలెంట్ టెస్టులు ద్వారా విద్యార్థుల గణిత సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. టీఎంఎఫ్ రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మండల ఉపేందర్, కోదాడ మండల టిఎంఎఫ్ అధ్యక్షులు సిహెచ్ రమేష్, పాండురంగ చారి, వేణు కుమార్, కాజా మియా,ప్రసన్న, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నరేష్, నరసింహారావు , పని కుమారు మోతిలాలు ,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కోదాడ, చిలుకూరు, నడిగూడెం, మునగాల అనంతగిరి మఠంపల్లి మండలాల నుండీ డివిజన్ స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీ పరీక్షకు ఎంపిక చేసారు. జిల్లా పరిషత్ నల్లబండగూడెం నుండి ఇంగ్లీష్ మీడియం లో ఎం. శ్రావ్య, ఏ .ఉష , బి ప్రథమ స్థానం, ఎం టి బి పాఠశాల చిలుకూరు నుండి బి. పవన్ , ఎం. లిఖిత టీజీ మోడల్ స్కూల్ మునగాల, కే నరేష్ కుమార్ టి జి ఎస్ హుజూర్నగర్, తెలుగు మీడియంలో ఎం హరీష్ జడ్.పి.హెచ్.ఎస్ పాలారం, టి ఈశ్వర్ జడ్.పి.హెచ్.ఎస్ పాలారం ప్రథమ స్థానం, ఎస్. రాజేష జడ్ పి హెచ్ ఎస్ నారాయణగూడెం ద్వితీయ స్థానం పొందినారు. కార్యక్రమములో మండల విద్యాధికారులు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 31 రాత్రి ఆంక్షలు పాటించాలి

- ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్




ముధోల్:29 డిసెంబర్ (తెలంగాణ పత్రిక :

డిసెంబర్ 31 రాత్రిన ప్రజలు పోలీసుల ఆంక్షలు పాటించాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ. బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు సూచించిన నిబంధనలను పాటించా లన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మ ద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించ రాదని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితుల తో, కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన తాజా మాజీ సర్పంచ్ మాదాసు రవి

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక







నెక్కోండ మండలం మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు పై సోమవారం రోజు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమమునకు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అర్ధరాత్రి అరెస్టులు చేసి నెక్కోండ పోలీస్ స్టేషన్లో నిర్భందించడం జరిగినది ఇది ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద చర్యక అభివర్ణిస్తున్నాము మేము గ్రామాల్లో అహర్నిశలు కష్టపడి చేసిన అభివృద్ధి పనులు మాకు రావాల్సిన బిల్లులను సోమవారం రోజు జరగబోయే అసెంబ్లీ సాక్షిగా మా పెండింగ్ బిల్లులను అడగాలని బయలుదేరుటకు ముందే మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదు అని మేము ఖండిస్తున్నాం మాకు రావాల్సిన బిల్లులను అడగడంలో తప్పేముంది మేము ఎప్పుడు కార్యక్రమం ఏర్పాటు చేసుకున్న ఇలా పోలీసులను అడ్డుపెట్టుకొని వెళ్లకుండా ఆపడం ఇది ముఖ్యమంత్రి పిరికిపందచర్యగా ఖండిస్తున్నాం గ్రామ ప్రజలారా మీకు తెలుసు మేము ఏస్థాయిలో గ్రామాలను అభివృద్ధి చేసామో తర తరాలుగా గుర్తుండిపోయే పనులు చేశాము అది మీ అందరికీ తెలుసు దయచేసి ఇట్టి విషయాన్ని ప్రజలు కూడా ముక్తకంఠంతో ఖండించాలని మనవి చేస్తున్నాము ఇప్పటికైనా ఈ ముఖ్యమంత్రి ఈరోజు నుండి జరగబోయే అసెంబ్లీలో మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై చర్చలు జరిపి గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇప్పించే విదంగా చర్యలు తీసుకుని పెండింగ్ బిల్లులను మొత్తం ఇప్పించాలని మాజీ సర్పంచ్ లందరం ప్రభుత్వంను సర్పంచ్ లు పెండింగ్ బిల్లులు రాకపోతే పార్టీలకు అతీతంగా అందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందని కోరడమైనది ఇట్లు నెక్కోండ మండల సర్పంచ్ ల సంఘం

# కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్
- కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు మా అభిమాన నాయకుడు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అన్ని సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షామిలి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మనోజ్ కుమార్ పాల్గొన్నారు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ అధ్యక్షతన, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో నేడు సోమవారం నర్సంపేట కేంద్రంలోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు కాంగ్రెస్ కు యువజన విభాగం వెన్నుముక లాంటిదన్నారు క్రమశిక్షణతో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని అన్నారు, ప్రజలకు దగ్గర అయి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే విదంగా యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు, అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నుంచి సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడం ఎల్లా గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తప్పేట వెంకటేశ్వర్లు, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్, అక్రమ్, కొర్ర రాహుల్, భూక్య గణేష్, గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, భూక్య జీవన్, అజీమ్ పాషా, పవన్, వంశీ, దినేష్, రాకేష్, అరుణ్, దేవా, అన్వేష్, దయాకర్, కుమార్, యుగేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన శీతాకాల ప్రత్యేక శిబిరం, ఎన్ఎస్ఎస్ విభాగానికి ప్రత్యేక అభినందనలు.

- కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

మునగాల : డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)





కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోదాడ డిఎస్పీ ఆర్. శ్రీనివాసరెడ్డి హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు పల్లెలను దత్తత తీసుకొని జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాలలో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సర్వేలు, శ్రమదానం, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గత వారం రోజులుగా గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలను చూసి అభినందించారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వపు లక్షణాలు, సమాజ రక్షకులుగా తయారవుతారని, చదువుతూనే ఉత్తమ పౌరులుగా ఈ శిబిరాల ద్వారా తయారు కావచ్చు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా, సెల్ఫోన్ కి బానిసలు కాకుండా, విద్యార్థులు హెయిర్ స్టైల్ ని కూడా పద్ధతిగా ఉంచుకోవాలని, విద్యార్థులు సమయపాలన పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఎన్ఎస్ఎస్ పరేడ్లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రణబోతు పిచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, నీలా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ సేవకులు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు షేక్ అజీజ్ మియా, అశ్విని, నరేష్, కామేశ్వరి, బిక్షం, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

- విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తు
- శ్రీ చైతన్య ఈజీఎం మురళీకృష్ణ

కోదాడ : డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక)



విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు ఉందని విద్యను ఎవరు దొంగలించలేరని గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య ఈజిఎం మురళీకృష్ణ అన్నారు. 2022- 23 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఐఐటీలో 22 మంది, ఎన్ఐటీలో 29 మంది, ఎయిమ్స్ ఢిల్లీలో ఒకరు సీట్లు సాధించారు వారిని సన్మానించే కార్యక్రమం సోమవారం శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్లో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య ఈజీఎం మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులను శాలువా బొకేతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకుని మా కళాశాలలోనే ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటిలో సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు.వీరిలో ఒక విద్యార్థి ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించి ఎయిమ్స్ ఢిల్లీలో సీటు సాధించినట్లు తెలిపారు. మా పాఠశాలలో చదివిన సూపర్ సీనియర్ శృతిలయ వారణాసి ఐఐటీలో సీటు సాధించి 60 లక్షల ప్యాకేజీ సాధించినందుకు ఆమెని ఘనంగా సత్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటయ్య, తెలంగాణ కోఆర్డినేటర్ జయరాజు, ప్రిన్సిపల్ గోపాలస్వామి, సూర్యాపేట కోఆర్డినేటర్ వెంకట్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి వేణు**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం 25వ వార్డు ఉదయ నగర్ కు చెందిన ఎన్. జ్యోతి తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్‌కు



రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఎన్. కాంతమ్మ రాజయ్య దంపతులు తమ పెద్ద కుమారుడు, కొడలు 20 సంవత్సరాల నుంచి బాగోగులు చూడడం లేదని, పోలీస్ స్టేషన్ నందు తప్పుడు కేసులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.పాలకుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్లమ్మ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, పునాది వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, 3 నెలలు గడిచిన బిల్లులు మంజూరు కావడం లేదని, తమ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేదు

**- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక, ఇటుక, ఇతర ముడి సామగ్రి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రి తగినంత నిల్వ ఉందని, ఈ విషయంలో లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వినియోగించే ఇసుక, ఇటుకల విషయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమాలకు పాల్పడినా వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఇసుక, ఇటుక కొరతకు సంబంధించి వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు. ఎటువంటి సందేహాలకు తావు లేకుండా తమ ఇండ్ల



నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులను కోరారు.

**యూరియాపై ఆందోళన వద్దు: కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు:**

జిల్లాలో యూరియా కొరత ఏమాత్రం లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. యూరియా నిల్వలు, సరఫరా తీరుపై అధికారులతో సమీక్షించిన అనంతరం సోమవారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రైతుల అవసరాలకు అనుగుణంగా 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొందరు వ్యాపారులు, దళారులు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా విక్రయ కేంద్రాల వద్ద అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయవద్దని, రైతులు తమ అవసరాలకు తగ్గట్టుగా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల కు లేదా కలెక్టరేట్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు,



భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్, అధికారులు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ గోడ ప్రతులను ఆవిష్కరించారు. 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లా శాఖలకు సంబంధించి నూతనంగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి, ఆక్టివేట్ చేసిన నూతన బ్యాంకు ఖాతాలను ఎల్డిఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో జమ్మికుంట ఘన విజయం

హుజురాబాద్ డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మిలీనియం శ్రీనివాస్ డాన్స్ అకాడమీ 25 సంవత్సరాల పూర్తి సందర్భంగా కేఎంఎస్ డాన్స్ స్టూడియో మరియు శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కళాభవన్‌లో ఈనెల 28 నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి పలు బహుమతులు కైవసం చేసుకున్నారు.7 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల జూనియర్ విభాగంలో నిర్వహించిన ఫోక్ డాన్స్ మరియు వెస్ట్రన్ డాన్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతుల మధ్య ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందడం విశేషం. ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థుల బహుమతులు ప్రకృతి జూనియర్ సోలో ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతి రసగ్నా టీమ్ అవికా, సుధీక్ష, శ్రీనిధి, ప్రకృతి, లాస్య జూనియర్ ఫోక్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి లాస్య జూనియర్ సోలో డాన్స్ విభాగంలో తృతీయ బహుమతి విద్యార్థుల నృత్య ప్రదర్శనల్లో లయ, భావవ్యక్తీకరణ, శరీర నియంత్రణ, వేదికపై ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయని న్యాయనిర్ణేతలు ప్రశంసించారు. ఈ విజయం





ప్రసంగి డాన్స్ స్టూడియోకే కాకుండా జమ్మికుంట పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.ఈ విజయాల వెనుక డాన్స్ మాస్టర్ల కృషి, శిక్షణ విధానం కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో నృత్యంపై ఆసక్తి, క్రమశిక్షణ, పోటీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాకతీయ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి మంత్రముగ్ధులయ్యారు. జమ్మికుంట నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన ఈ ప్రతిభ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు, మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే హైకోర్టు న్యాయవాది మరియు డాన్స్ మాస్టర్ కట్టా రమేష్, సినిమా కాస్టింగ్ డైరెక్టర్ రామకృష్ణ, న్యాయనిర్ణేత జూపాక ఉమా మహేశ్వర్ తదితరులు ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు మరియు శిక్షకులను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రొప్రైటర్ ఎన్. శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి మరియు కే. విశ్వరాజ్ విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఎన్. శ్రీలత మాట్లాడుతూ,జమ్మికుంటలో ఉన్న ప్రసంగి డాన్స్ స్టూడియోకు జమ్మికుంటతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల చిన్న పిల్లలు, యువత, పెద్దవారు కూడా వచ్చి నృత్యాన్ని అభ్యసించాలి. నృత్యం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కనకమేడల శ్రీనివాసరావు.



పొతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 29.

పొతంగల్ మండల కేంద్రంలోని బాకర్ ఫారం హెగ్డోలి సోంపూర్ గ్రామాలలో జీవాలకు ఉచితంగా నటల నివారణ మందులను బాకర్ ఫారం సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు, హెగ్డోలిలో నాగరాజు, పొతంగల్‌లో కల్లూరి సంధ్య హనుమండ్లు జీవాలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్లు సంతోష్ సంజు నబి ఔషజీ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ పశు వైద్య సిబ్బంది మంజులా సుధీర్ గౌడ్ గోపాల మిత్రులు సాయిలు పశుమిత్ర రాజేష్ అటెండర్లు భూమేష్ సతీష్ జీవాల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల సూచనలు ప్రజలు పాటించాలి

**- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి**

తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 29



నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను అతిక్రమి స్తే చర్యలు తప్పవు ప్రతీ వాహనాదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉంటాయి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిచటం వద్దు. ఫామ్ హౌస్, క్లబ్‌లు, గేటెడ్ కమ్యూనిటీల్లో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించొద్దు అన్నారు. ప్రజలను భయాం దోళనకు గురి చేసేలా క్రాకర్స్, అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ (డీజే) ఏర్పాటు చేయొద్దు అన్నారు. వాహననడుపుతూ మైనర్లు పట్టుబడితే మైనరుపై, వాహన యాజమానిపై కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయొద్దు, పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లతో వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తాం అని హెచ్చరించారు. గుంపులు గుంపులుగా రోడ్ల పై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయొద్దు రోడ్ల పై కేక్ కటింగ్ లాంటివి చేయొద్దు అన్నారు. ఇంట్లో ఉండి కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకలు నిర్వహించు కోవడం మంచిది అని తెలిపారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలి అని చెప్పారు.

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ ముఖ్య గమనిక



సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా ప్రజలు సమస్యలపై నేరుగా తనను కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ పరతో వంకాశ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మొత్తం 12 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఎస్ఐలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వచ్చినటువంటి ప్రజలు పాల్గొన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ హానికరంగా ఉండరాదని ఎస్పీ నేరుగా తమకు కలవాలని తెలిపారు. ఈ మాట ప్రజలందరికీ సంతోష కరమైన వార్తని ప్రజలు అనుకుంటున్నారు.

## వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్ అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోసిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామానికి చెందిన మొగసరి సంగమేశ్వర్ పాటిల్ (వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు) అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి తదితరులు సంగమేశ్వర్ పాటిల్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు,అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోశారు మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ గ్రామాల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో శివసేన పార్టీ బలోపేతానికి కృషి

– గ్రేటర్ హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ కేశవ్ గుప్తా



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి , డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

తెలంగాణలో శివసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రేటర్ హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ కేశవ్ గుప్తా అన్నారు. తెలంగాణ శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ సమక్షంలో కేశవ్ గుప్తా ఆధ్వర్యంలో బోయ నరేష్‌ను గ్రేటర్ హైదరాబాద్ యువసేన అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేశవ్ గుప్తా మాట్లాడుతూ, రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 డివిజన్లలో శివసేన పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ మరింత బలపడనుందని, తెలంగాణలో జరిగే ప్రతి ఎన్నికలో శివసేన పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. యువతకు శివసేన పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అవినాష్ జశ్వాల్, రాష్ట్ర కార్యదర్శి మహేష్ కుమార్ రంపాక, భద్రాచలంకొత్తగూడెం జిల్లా ఇంచార్జీలు, గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు మల్కన్ సుదర్శన్, యాకుత్‌పురా ఇంచార్జ్ కిరణ్ తదితర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభం'

– మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి



సదాశివనగర్, డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక):

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని సదాశివ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి అన్నారు.సోమవారం లింగంపల్లి గ్రామ రైతు వేదికలో నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం,భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు.ఇట్టి పథకంలో గ్రామాలకు సంబంధించిన 125 ఎకరాలు మరియు 2 సంవత్సరాల పాటు ఇట్టి పథకంలో భాగమైన రైతులకు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన పద్ధతులు,మెళకువల గురించి తోడ్పాటు అందించటం జరుగుతుంది. అలాగే జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా యాభై శాతం రాయితీ పై వచ్చిన వేప నూనెను రైతులకు అందించటం జరిగింది. వేప నూనె కావలసిన రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యరమేష్,ఉప సర్పంచ్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు కవిత,శ్రీనివాస్ నాయక్, గాయత్రీ, శ్రీలక్ష్మి, కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను తీర్చిన షబ్బీర్ అలీ



భిక్కనూరు,డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో హరిజనవాడలో ఎన్నో సంవత్సరాలుగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ఉన్న కాలనీవాసులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత జిల్లా విద్యుత్ అధికారులకు మాట్లాడి నూతనంగా బస్వాపూర్ టౌన్ నుండి హరిజనవాడకు కొత్త లైన్ వేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది, సోమవారం రోజున నూతన ట్రాన్స్ఫార్మర్ నుండి విద్యుత్ సప్లై ప్రారంభించారు, ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి మాట్లాడుతు కాలనీలో విద్యుత్ సమస్యను అడగగానే పరిష్కరించిన మా ప్రియతమ నేత షబ్బీర్ అలీకి మేమందరం రుణపడి ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతనూరి సిద్ధ రాములు, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ తుడుం జీవన్, నాయకులు బాగా రెడ్డి, ఎల్లం, రామగళ్ళ బాబు, చందు, గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, వార్డు సభ్యురాలు మిద్దె దివ్య లోకేష్, నాగమణి దయాకర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధం కండి

– అంకితభావంతో పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ 2020 నవంబర్ లో పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పించినప్పటి నుండి ఇప్పటివరకు గడిచిన నాలుగు సంవత్సరాల పది నెలల్లో డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఉన్న నాయకులు డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందించడం వలన డివిజన్ కు 110 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయగలిగినామని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



డివిజన్ అభివృద్ధిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం చాలా ఉన్నదని మునుముందు కూడా వారి సహకారంతో రెండుగా ఆయన చిలుక నగర్ డివిజన్ ని రెండింటిని గెలిపించుకుందామని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పార్టీకి పని చేశారని పార్టీకి కష్టపడ్డ వారికి కచ్చితంగా అవకాశం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో 110 కోట్ల రూపాయల అభివృద్ధితో నియోజకవర్గంలోనే చిల్కానగర్ డివిజన్ నీ నంబర్



(1) వన్ డివిజన్ గా తీర్చిదిద్దగలిగామని ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ నాయకుల సహకారం ఎంతో ఉందని కొనియాడారు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అధిష్టానం ఎవరికీ అవకాశం కల్పించిన అందరం కలిసికట్టుగా పని చేసి డివిజన్లలో బిఆర్ఎస్ జండాని ఎగిరే విధంగా అందరూ కష్టపడి పనిచేసి విజయాన్ని సాధించాలని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కార వేదికగా నిలవాలి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

– ప్రజావాణి కి 39 ఆర్జీలు.

సంగారెడ్డి డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమము ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాలని, అందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ వో పద్మజారాణిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, హార్టికల్చర్, విద్య, హౌసింగ్, లేబర్, పి



డబ్ల్యు డి, మిషన్ భగీరథ, మున్సిపల్, పోలీస్, మైనారిటి వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 39 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల



పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని , అర్జి దారుల సమస్యలను వేగ వంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజారాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.

## జన్నారంలో జాతర సందడి: ముస్తాబవుతున్న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ క్షేత్రం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 28:

జన్నారం: ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే జన్నారం మండలం మరో మహా ఘట్టానికి వేదిక కాబోతోంది. భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం, స్వయంభూ శ్రీ కేతేశ్వర కంకాలమ్మ స్వామివారి 12వ వార్షికోత్సవ జాతర మహోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. జనవరి 9 నుంచి 11 వరకు మూడు రోజుల పాటు ఈ క్షేత్రం భక్తిప్రపత్తులతో పులకించనుంది.

**మూడు రోజుల ఆధ్యాత్మిక ప్రయాణం..**

సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మార్ నర్సింగరావు జాతర షెడ్యూల్‌ను ఉత్సాహంగా ప్రకటించారు: తొలి అడుగు (జనవరి 9, శుక్రవారం): ధ్వజారోహణంతో జాతర ప్రారంభం కానుంది. శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృత అభిషేకాలు



నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. రెండో రోజు (జనవరి 10, శనివారం): ఆలయంలో హోమాలు, ప్రత్యేక పంచామృత అభిషేకలతో ఆధ్యాత్మిక వాతావరణం పతాక స్థాయికి చేరుకుంటుంది. మహా జాతర (జనవరి 11, ఆదివారం): ఇది జాతరలో అత్యంత కీలకమైన రోజు. స్వామివారి 12వ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు

"భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తోంది. ఈ ఆధ్యాత్మిక కుంభమేళాకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలి." – ఎమ్మార్ నర్సింగరావు, చైర్మన్.

**కమిటీ సమష్టి కృషితో..**

ఈ వేడుకలను దిగ్విజయం చేసేందుకు కమిటీ సభ్యులు చిలువేరు నరసయ్య, పర్ల కనకయ్య, పిల్లి మల్లయ్య, కోడి జుట్టు రాజన్న, సంద గోపాల్, పిల్లి అంజయ్య, ఒడిపెల్లి రాములు, ఒడి పెల్లి రాజన్న, పిల్లి రవి, పర్ల శంకర్, శనిగారపు వెంకటేష్ తదితరులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. వచ్చే జనవరిలో జన్నారం మండలంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది. భక్తులారా.. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు సిద్ధం కండి!

## 'ఇంటర్ లింకింగ్'తో విద్యుత్ అంతరాయాలకు చెక్

– ప్రకృతి వైపరీత్యాల వేళలోనూ నిరంతర సరఫరా
– ఒక సబ్ స్టేషన్ ఆగిపోయినా మరొక దాని ద్వారా విద్యుత్
– కామారెడ్డి సర్కిల్ ఎస్.ఈ. ఆర్. రవీందర్ వెల్లడి

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని కామారెడ్డి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఈ ఆర్.రవీందర్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'ఇంటర్ లింక్ లైన్' వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే, ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా మరో 33/11 కె వి సబ్ స్టేషన్ నుండి లేదా మరో 33 కె వి లైన్ నుండి అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ అంతరాయ సమయం తగ్గిందని ఎస్.ఈ. తెలిపారు. కామారెడ్డి సర్కిల్ పరిధిలో 134 (33/11 కె వి) సబ్ స్టేషన్లలో మరియు 5 (33 కె



వి) లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన 5 సబ్ స్టేషన్లు, 6 (33 కె వి) లైన్ల పనులు స్పష్టమైన ప్రణాళికతో వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# వ్యవసాయం చేయకపోతే మాకు చావే శరణ్యం

**- అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం**

**- వ్యవసాయ పొలాలకు వెళ్లకుండా రైతులకు ఇబ్బందులు**

నార్సింగి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలో సర్వే నం. 278/పీ, 279/పీ లలో గల 2.48 ఎకరాల లో అనుమతులు తీసుకుని దాని తో పాటు సర్వే నం 280, 281 లో గల 2.07 ఎకరాలలో ఎలాంటి అనుమతులు లేని భూమిలో శ్రీకర హౌసింగ్ పేరుతో వెంచర్ ను ఏర్పాటు చేశారు.వెంచర్ ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం,గేట్ ఏర్పాటు చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం,గేట్ అమర్చి తాళం వేయడంతో వెంచర్ వెనుక వైపు పొలాలు ఉన్న రైతులకు తమ పొలాలకు రాకపోకలకు సాగించడానికి వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ తీసుకుని పోవడానికి ఇబ్బందులు ఎదురు కొంటున్నారు.గోడ నిర్మాణం సమయంలో సంబంధిత రైతులు అభ్యంతరం తెలిపితే తమ భూములను కాపాడడానికి గోడ గేట్ నిర్మిస్తున్నామని తాళం చెవి గ్రామానికి చెందిన వ్యక్తి (వెంచర్ వాచ్మెన్) వద్ద ఉంచుతామని మీకు అవసరమైనప్పుడు గేట్ తెరుస్తామని వెంచర్ వారు హామీ ఇచ్చారు.15 అక్టోబర్ నాడు గేట్ తెరవకుండా తమకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పంట చేతికి అంది వచ్చే సమయం లో ఇదేంటని,దారి ఇస్తామని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ రైతులు వెంచర్ ముందు ఆందోళనకు దిగారు.విషయం తెలుసుకున్న శంకాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక రైతుల సమక్షం లో వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి



సమస్యను తీర్చారు.మళ్ళీ సోమవారం ఉదయం రైతులు తమకు నాట్లు వేయడానికి తాళం తీయడం లేదని, గత నెల రోజుల నుంచి ఇబ్బంది పెడుతున్నారని నారు ముదిరిపోతుందని నాట్లు వేసే సమయం కూడా మించి పోతుందని తాము వ్యవసాయం చేయడం బ్రతకడం ఎలా అని ఆందోళన పడుతూ వెంచర్ ముందు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు.పంచాయతీ కార్యదర్శి మౌనిక చేరుకుని రైతులను సముదాయించడానికి ప్రయత్నించారు. కానీ, రైతులు ఆర్డీఓ రావాలని తమ సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి,ఆర్ ఐ మేఘన,జీపీఓ వైష్ణవి తో పాటు చేరుకుని రైతులతో చర్చించారు.గతం లో కూడా పంచాయతీ కార్యదర్శి మౌనిక సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారని వెంచర్ నిర్వాహకులు తాత్కాలికంగా తాళం తీసి మళ్ళీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆర్డీఓ వచ్చి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టు పట్టారు. తాము దారి విషయమై మూడు నెలల క్రితం ప్రజా వానిలో కలెక్టర్ కు దరఖాస్తు చేశామని అన్నారు.గత వారంలో ఇదే విషయమై డీపీఓ కు కూడా దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు.గత వారం లో తహసీల్దార్ రైతులను పిలిపించి సర్వేయర్ ట్రైనింగ్ లో ఉన్నారని తిరిగి వచ్చాక సర్వే




జరిపి పరిష్కరిస్తానని అన్నారని ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం జరగలేదని వాదించారు. ఇలా సాగదీస్తూ పోతే తాము నాట్లు వేసేది ఎప్పుడని వ్యవసాయం చేయకపోతే ఎలా బ్రతకాలని తమకు చావే శరణ్యం అని ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు.తహసీల్దార్ గ్రేస్ బాయి,స్థానిక ఎస్ఐ బీమరి సృజన రైతులను సముదాయిస్తూ వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.వీలైనంత త్వరగా సర్వే జరిపి నక్షా లో రోడ్డు ఉంటే ఖచ్చితంగా రోడ్డు ను వదిలేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వెంచర్ నిర్వాహకులతో ఫోన్ లో మాట్లాడి గెట్ తాళం తీసే విధంగా తాళం చెవులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శి వద్ద ఉంచేలా ఒప్పించారు.

కొసమెరుపు :- పూర్తి స్థాయిలో అనుమతులు లేకుండా చుట్టూ గోడ నిర్మాణం గేటు అమర్చడం రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగినా అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు. ఇకనైనా అధికారులు సరైన చర్యలు తీసుకుని రైతుల దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా వేచి చూడాల్సి ఉంది.

# యూరియా సబ్సిడీ ఎత్తి వేసేందుకే స్లాట్ బుకింగ్ విధానం

**- రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు**

**- ఎంసిపిఐ యుసిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

యూరియా పై రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేసేందుకు స్లాట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యు) మండల ముఖ్య కార్యకర్త సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు ఎరువులు సకాలంలో అందక ఈ ఏడాది అష్ట కష్టాలు



పడ్డాడని, ఇది చాలదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు. ఈ విధానంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని అన్నారు. పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయరంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు .గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్ రైతాంగం తీవ్ర నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు , పురుగుమందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షరతులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , కుసుంబ బాబూరావు , డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు .

# రాంకీ ఇన్ ఫ్రా లో హౌసింగ్ బోర్డు ద్వారా ఎల్ ఐ జి వర్గాల కోసం 102 ఫ్లాట్లు

**- సందేహాల నివృత్తి అవగాహన నిమిత్తం హౌసింగ్ బోర్డు అధికారుల రాక**

వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వ ర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అల్పాదాయ వర్గాల కోసం ఎల్ ఐ జి ఫ్లాట్ల (ఖీశ్రీఖం) ను అందుబాటులోకి తెచ్చారు. వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వారు జనవరి 3వ తేదీ వరకు దరఖాస్తు చేసు కోవచ్చని, ఫ్లాట్లను 8వ తేదీన లాటరీ విధానంలో కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ సి.వి.రమణారెడ్డి, కార్యదర్శి శ్రీమతి ఎస్.విమల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం తో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డు అపార్ట్ మెంట్ లను నిర్మించింది. అందులో భాగంగా వరంగల్ లో రాంకీ విల్లా ఇన్ ఫ్రా సంస్థ నిర్మించిన అపార్ట్ మెంట్లలో 102ఫ్లాట్లను అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజలకే కేటాయించాలన్న నిర్ణయ మేరకు వీటిని మార్కెట్ కంటే తక్కువ ధరలకే అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. వీటిలో 33ఫ్లాట్లు సుమారు 570 చదరపు అడుగుల (ఎస్ ఎఫ్ టి) విస్తీర్ణంలోనూ, 29 ఫ్లాట్లు 558 ఎస్ ఎఫ్ టి లోనూ, 40 ఫ్లాట్లు 609 ఎస్ ఎఫ్ టి విస్తీర్ణంలో ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ధరలు కూడా రూ.19.60 లక్షల నుంచి 21.35 లక్షలకు వరకు ఉందని వివరించారు.

నేడు (30 వ తేదీ) అధికారుల రాక

ఈ ఫ్లాట్ల విక్రయం, కేటాయింపునకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రాంకీ ప్రాజెక్టు సైట్ వద్ద మంగళవారం నాడు (డిసెంబరు 30 వతేదీ) హౌసింగ్ బోర్డు అధికారులు అందుబాటులో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వరంగల్ కు వస్తున్నారని బోర్డు చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి , బోర్డు కార్యదర్శి ఎస్. విమల తెలిపారు.ఈ అధికారుల బృందం మంగళ వారం ఉదయం (డిసెంబరు 30 వ తేదీ) 11.30 నుండి మధ్యాహ్నం 1.30గం. లవరకు అందుబాటు లో ఉంటారు. మార్కెట్ కంటే తక్కువ ధరల్లో అందుబాటులోకి వస్తున్న ఈ ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులు తదితర అంశాల పై అవగాహన కల్పించడానికి, స్థానికుల సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారుల బృందం అందుబాటు లో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఫ్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని బోర్డు కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

# పిఎం విశ్వకర్మ కిట్ పంపిణీ

**- బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మక్కయ్య ఆధ్వర్యంలో.**

పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 29

పోతంగల్ మండల మండలంలోని హెగ్డోలి గ్రామానికి చెందిన మంగలి అరుణ్ కుమార్ కు పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద కిట్టు పంపిణీ చేయడం జరిగిందని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా బాన్స్ వాడ ఓబిసి మోర్చా కన్వీనర్ నాగం సాయిలు మాట్లాడుతూ.... ప్రధానమంత్రి యువజన పథకం కింద మండలంలోని వివిధ గ్రామాలలో పీఎం విష్మకర్మ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాలను కల్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞత లు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువకులు వివిధ రకాలలో ట్రైనింగ్లు పొంది వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ



ఓ బి సి మోర్చా కన్వీనర్ నాగం సాయిలు గ్రామ పోస్ట్ మ్యాన్ ప్రేమ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా నూతన క్యాలెండర్, డైరీ

**- వెల్దుర్తి మండల విద్యాధికారి సీతారాం ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య**




వెల్దుర్తి మండల ప్రతినిధి, డిసెంబర్, 29 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎస్ టి యు టి ఎస్ నూతన క్యాలెండర్ మరియు డైరీ ని వెల్దుర్తి మండల విద్యాధికారి సీతారాం మరియు వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరణకు ఎస్టీయు నిరంతరం రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ టి యు మండల బాధ్యులు రాములు, జహీర్,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర. రాజు, జిల్లా కార్యదర్శి గోపాల్ మండల బాధ్యులు వసంత్, మధు, మహేష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణ శివారులో వైకుంటపురంలో బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ



సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంటపురంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ సోమవారం బందోబస్తు ను పరిశీలించారు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్య గౌడ్ పట్టణ సిఐ రామనాయుడు కూడా పాల్గొన్నారు. వైకుంట పురం వచ్చే ప్రజలందరికీ బందోబస్తుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలపడం జరిగినది. ఏమాత్రం అవకతవకలకు పాల్పడితే కఠిగి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతివారు జూలైలలో వెళ్లి దర్శనం చేసుకుని రావాలని లేదనుకుంటే అన్ని సౌకర్యాలు ఉన్నటు వంటి ఈ క్షేత్రంలో అందరూ సమానులే కాబట్టి క్యూలైన్ల ప్రకారం దర్శనం చేసుకొని తిరిగి రావాలని ఆయన తెలిపారు.

## ముగింపు సంవత్సరానికి మాత్రమే.. జీవితానికి కాదు..

**- న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**- హద్దు మిరితే చర్యలు తప్పవు**

**- గంభీరావుపేట ఎస్సై పి అనిల్ కుమార్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎస్సై పి అనిల్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ ప్రజల రక్షణ ముఖ్య మైనది అందులో భాగంగా మండల ప్రజలకు కొన్ని సూచనలు చేశారు రోడ్ల పైన కేక్ కటింగ్ చేయరాదు హోటల్స్ రెస్టారంట్స్ వారు సమయ పాలన పాటించాలి నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటాం డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దుతో పాటు జైలు శిక్ష తప్పదు మండలం అంతటా ప్రత్యేక తనిఖీ బృందాలు ఉంటాయి, ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, అతివేగం సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేస్తాము, వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ నిఘా ఉంటుంది 31 డిసెంబర్ రోజున ముఖ్యమైన ప్రదేశాలలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తాం అత్యవసర సమయంలో ఏదైనా సాయం కోసం వెంటనే డైల్ 100 కి చేయండి. మండల ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపు కోవాలని ప్రజలందరికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర వేడుకల్లో మండల ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు ఉత్తమ సేవా అవార్డు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29

హైద్రాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ సహకార వార్షికోత్సవలలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన సంఘంగా గుర్తింపు పొందిన గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా సీఈఓ రాజిరెడ్డికి అవార్డును నఫ్స్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అందజేశారు అనంతరం సీఈఓ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవ అవార్డు రావడం గర్వంగా ఉన్నదని అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం

– సెస్ డైరెక్టర్ నారాయణరావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ నారాయణరావు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడిని నేను కూడా రైతు కాబట్టి రైతు కష్టాలను చూసి రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు తమ కష్టాలను తెలుసుకొని నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసిన నారాయణరావుకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజలు వార్డ్ సభ్యుల తోపాటు రైతులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిప్పర్ టైర్ల దొంగలను పట్టుకున్న నర్సంపేట పోలీసులు



నర్సంపేట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

గత నెల నవంబర్ 10 తేదీన లక్నేపల్లి శివారులో గల ఇసుక డంప్ వద్ద గొర్రె. కృష్ణం రాజు అను వ్యక్తి యొక్క టిప్పర్ ను నిలిపి ఉంచగా, అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అట్టి టిప్పర్ యొక్క 4 టైర్ల ను దొంగిలించడం జరిగింది. బాధితుడు నర్సంపేట స్టేషన్ ఆశ్రయించగా దర్యాప్తు చేయడం జరిగింది. ఆదివారం రోజు సాయంత్రం మహేశ్వరం గ్రామం గురిజాల క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనికి చేస్తుండగా ఒక బొలెరో వాహనంలో 4 టైర్ లను గూడూరు నుండి వరంగల్ కి తరలిస్తూ పోలీస్ వారికి పట్టుబడటం జరిగింది. నిందితుల పేర్లు సోడా. రాజశేఖర్ మారబోయిన.వీరన్న మిట్టపల్లి. వీరన్న బుడిగబోయిన. ఉదయ్ నిందితుల వద్ద నుండి ఒక బొలెరో వాహనం, 4 టైర్లు, 1 బండి స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు నర్సంపేట టౌన్ సిఐ ఎల్ రఘుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గూడ అరుణ్ కుమార్ .రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణి యజమానికి అప్పగింత.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 29.




కోటగిరి మండల కేంద్రానికి చెందిన లింగయ్య తండ్రి అబ్బయ్య అనే వ్యక్తి చరవాణి పోయిందని కోటగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగా అతని చరవాణిని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి యజమానికి అప్పగించడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

# కామారెడ్డి పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

– ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర సోదరీమణుల కోసం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని లీమ్రా ఫంక్షన్ హాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభు యేసుక్రీస్తు బోధనలు సమాజానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. యేసుక్రీస్తు త్యాగం, సేవాభావం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తూ, మతసామరస్యాన్ని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. మతాల పరిరక్షణకై తెలంగాణ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువస్తుందని అన్నారు. క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వంలో క్రైస్తవులకు మరిన్ని అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమానికి నిదర్శనమని, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని మహమ్మద్ అలీ షబ్బీర్ గారు స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో కూడా క్రైస్తవ సమాజానికి అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్రైస్తవ సోదరులు తమ సమస్యలను ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్లు, చర్చ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఎంఈఓ పై ఫిర్యాదుకు స్పందించిన హెచ్ ఆర్ సీ

- ఎస్ హెచ్ ఆర్ సి 7146/సి ఆర్/ 2025 3874/36/2/2025 కింద కేసు నమోదు
- త్వరలో నోటీసులు విచారణ.
- పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోం
- మానవ హక్కుల కమిషన్ కు ధన్యవాదాలు
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్

హుజూరాబాద్ డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ మండల విద్యాధికారి పై చేసిన ఫిర్యాదుకు మానవ హక్కుల కమిషన్ స్పందించింది అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తన కార్యాలయ అవసరాలకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తే ప్రభుత్వ ఆశయాన్ని తుంగలో తొక్కుతూ అధికార దుర్వినియోగం చేస్తూ



హుజురాబాద్ మండల విద్యాధికారి విద్యార్థుల హక్కులను హరించి విద్యార్థులకు ఎంతో కీలకమైన గణితం బోధించవలసిన ఉపాధ్యాయుడిని తన కార్యాలయ పనుల కోసం వాడుకోవడం పైన సదురు హుజురాబాద్ మండల విద్యాధికారిపై మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడి పై గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్నానని వివిధ దశలలో హుజురాబాద్ మండల విద్యాధికారి మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడి పై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి మరియు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వరంగల్ కి మరియు కమిషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్యా తెలంగాణ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు అందుకే ఈ విషయమై విద్యార్థుల విద్యా హక్కును హరిస్తున్న మండల విద్యాధికారిపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ హెచ్ ఆర్ సీ డైరీ నంబర్ 7146/సీ ఆర్/2025 కేసు నంబర్ 3874/36/2/2025 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ విషయాన్ని అంత తేలికగా వదిలేసే ప్రసక్తి లేదని రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు గణిత విద్య అందకుండా చేసిన ఇరువురి పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని లోకాయుక్తలో కూడా ఫిర్యాదు చేస్తానని సదరు అధికారి, ఉద్యోగి పై చర్యలు తీసుకునేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు.

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా..

-మొదటిపేజీ తరువాయి :

**వార్డుల వారీగా ఓటర్ల విభజన:**

అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా (01.10.2025 నాటి డేటా) ఆధారంగా మున్సిపల్ వార్డుల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది.

ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్ ఇదే:

ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటాను మున్సిపాలిటీల వారీగా క్రమబద్ధీకరించడం 30.12.2025

వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన 31.12.2025

మున్సిపల్ వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పన 31.12.2025

(Draft) ఓటర్ల జాబితా ప్రచురణ (అభ్యంతరాల స్వీకరణ) 01.01.2026 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం (ఖుదీ/జిల్లా స్థాయి) 05.01.2026 – 06.01.2026

తుది ఓటర్ల జాబితా (Final Roll) ప్రచురణ 10.01.2026

జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయవచ్చు. అన్ని సవరణల తర్వాత జనవరి 10, 2026న తుది జాబితాను విడుదల చేస్తారు.

ఈ జాబితా ఆధారంగానే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఉంటుంది..

# గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కు సూర్యాపేట జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

– అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించాలి

తెలంగాణ పత్రిక సూర్యాపేట డిసెంబర్ 29

తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడారు. అక్రిడిటేషన్ల జీవో 252 లో అభ్యంతరాలను సవరించాలని సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో



మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడి దారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన వారిలో సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో– కన్వీనర్లు ముషం హరి ప్రసాద్, లింగాల సాయిబాబా, తాందార్ పల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), కొంగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పరిశ్రమల స్థాపనతో జిల్లాలోని యువతకు ఉపాధి

**- జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక):**

పరిశ్రమల స్థాపనతో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుందని జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని తెలిపారు. టీజీ – ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా పరిశీలన చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల తొలగించాలని తెలిపారు. అదేవిధంగా అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్స్యూరెన్స్ చేయించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా అన్ని శాఖల అధికారులు తనిఖీలు చెయ్యాలని ఆదేశించారు. ఎక్కువ మంది




కూలీలు పని చేసే పరిశ్రమల్లో సేఫ్టీ మెథడ్స్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 8 పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రధానం

**–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )**



జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రధానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖ్ అంశాలలో స్వీయ మదింపు నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రధానం



చేయడం జరిగిందన్నారు.

త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు ( ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో శారద, ఏయం ఓ డాక్టర్ పి.యం. షేక్,సీ యం ఓ కవిత,సంబంధిత ప్రధానోపాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా అన్ని సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుంది

**–ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ**

**కామారెడ్డి , డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు స్పష్టం చేశారు. విద్యానగర్ పరిధిలోని వార్డ్ నెంబర్ 33, 34లలో జన్మభూమి రోడ్డుకు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు తొలగి, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు



తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా 46వ వార్డు చోటా కసాబ్ గల్లీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతం ఎన్నాళ్లుగానో మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు. “కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఎక్కడా వెనక్కు తగ్గేది లేదు. పట్టణం అయినా, గ్రామం అయినా సమానంగా అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యం. ప్రజల అవసరాలే ప్రభుత్వానికి మార్గదర్శకం” అని అన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని ప్రాంతాలను గుర్తించి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. కామారెడ్డి పట్టణాన్ని సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి గారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు రంగోలి పోటీలు

**–శేరిలింగంపల్లి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘన నిర్వహణ..**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)**

భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళలకు రంగోలి పోటీలు ఘనంగా నిర్వహించారు. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన మహిళలకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రంగోలి పోటీలను వాజ్‌పేయి గారి శత జయంతి సందర్భంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు, మహిళా మోర్చా నాయకురాళ్లకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.



కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. వాజ్‌పేయి గారు దేశాభివృద్ధిలో మహిళలు మూలస్తంభాలని ఎప్పుడూ నమ్మేవారని గుర్తుచేశారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమై ఉండేవారని, నేడు రాజకీయాలు, విద్య, వ్యాపారం, వ్యవసాయం, సైన్స్, అంతరిక్షం సహా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మహిళల కోసం బేటీ బచావోబేటీ పడావో, ఉజ్వల యోజన, ముద్రా లోన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఇవి కేవలం పథకాలు మాత్రమే కాకుండా మహిళల ఆత్మవిశ్వాసానికి ఇచ్చిన గౌరవమని



అన్నారు. మహిళా మోర్చా లక్ష్యం ప్రతి మహిళ ఎదగాలని, ఒక శక్తిగా నిలబడి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తన సోదరీమణులు, ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. వాజ్‌పేయి గారి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తూ, మహిళా శక్తితో వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, మహిళా మోర్చా సీనియర్ నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పటాన్‌చెరువులో కృత్రిమ మేధస్సుపై జాతీయ వర్క్‌షాప్




**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక**

పటాన్‌చెరువు డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు ప్రభావం, అనువర్తనాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఐసీఎస్సార్, రుసా పీఎం ఉష ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నారు. వర్క్‌షాప్ ప్రారంభ సమావేశానికి శాతవాహన విశ్వవిద్యాలయ మాజీ వీసీ ప్రొఫెసర్ శంఖశాల మల్లేశం, ఉస్మానియా విశ్వవిద్యాలయ పీఆర్ఓ ప్రొఫెసర్ ప్యాట్రిక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కృత్రిమ మేధస్సును సమాచారానికి ఉపయోగించుకోవాలని, కానీ పూర్తిగా దానిపై ఆధారపడకూడదని వారు సూచించారు. సాంకేతిక సెషన్లలో కృత్రిమ మేధస్సు ఉపయోగాలు, పరిమితులపై చర్చించారు. ఈ జాతీయ వర్క్‌షాప్‌కు వైస్ చైర్మన్‌గా డాక్టర్ యోగి బాబు, కన్వీనర్‌గా డాక్టర్ ఆకుల వెంకటేశం, కో–కన్వీనర్లుగా డాక్టర్ పి. సుజాత, డాక్టర్ జి. మల్లిక, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షరీఫ్ మియా, డాక్టర్ పూనమ్ కుమారి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రంలోని కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు. మొదటి రోజు కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన విజయవంతంగా జరిగాయి.

## చండూరు: బత్తాయి రైతులకు డ్రిప్ పైపుల పంపిణీ

**చండూర్ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక**




చండూరు మండలం దోనిపాముల, జోగూడెం గ్రామాలకు చెందిన బత్తాయి రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన డ్రిప్ పైపులను మునుగోడు నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి విద్యాసాగర్ సోమవారం పంపిణీ చేశారు. రైతులు రాజేశ్వరి, యాదయ్యలకు వీటిని అందించిన ఆయన మాట్లాడారు. సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. పురుగు మందుల వినియోగం, వాటిని పిచికారీ చేసే పరికరాలను వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు.

## తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సాపూర్ డబ్ల్యు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్

**లక్ష్మణ్ చందా మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 29**



నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నుకోబడినటువంటి సర్పంచ్ రేణి మల్లేష్ ఉప సర్పంచ్ రోజా నరేష్ గారు సోమవారం రోజున లక్ష్మణ చందా తహసిల్దారు సరిత మేడం గారిని శాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు మాజీ సర్పంచ్ లలిత జీవన్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డిలోప్రజావాణి కి 91 దరఖాస్తులు

**–జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డికలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి 91 దరఖాస్తులు వచ్చాయని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి ఆయా శాఖలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పరిష్కారానికి అధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వస్తువుల నిషేధిత పై. బోధన్ న్యాయవ్యవస్థ కఠిన చర్యలు



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్. మండలం డిసెంబర్ 29.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని. సమాజానికి అక్రమ కార్యకలాపాలపై బోధన్ న్యాయవ్యవస్థ కఠిన వైఖరి ప్రదర్శించింది సోమవారం రోజున బోధన్ న్యాయస్థాన సముదాయంలో అక్రమ చలామణి పట్టుబడిన చైనా లంజా పాన్ మసాలా పేకాట పై అధికారికంగా ధ్వంసం చేశారు బోధన్ న్యాయశాఖ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ద్వితీయ శ్రేణి పరిపాలన అధికారి శేష తలవ సాయి ఆధ్వర్యంలో న్యాయ ప్రక్రియలు పూర్తిచేసి నిషేధిత వస్తువులను కాల్చి వేయడం జరిగింది. ప్రజా ఆరోగ్యని దెబ్బతీసే విధంగా గుట్కా పాన్ మసాలా వంటి వాటిపై అక్రమ జ్యూ దం పేకాట సామాజిక శాంతిభద్రతలకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో న్యాయస్థానం తీసుకున్న చర్య అక్రమాలకు కాల్పడే వారిపై గట్టి హెచ్చరికగా మారింది భవిష్యత్తులో ఇలాంటి చర్లపై గట్టిగా వ్యవహరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా సట్టు కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎండి.సమీఉల్లాకన్.**

పెద్దపల్లి, ప్రతినిధిడిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక)





రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రెండవసారి సట్టు కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎండి.షమీఉల్లాకన్, ఉపాధ్యక్షులుగా అనాసి.జ్యోతి, ఆర్థిక కార్యదర్శి రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారు కే.సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి.రవి,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈఎ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టెట్ పండితులకు వారి భాషలలోనే నిర్వహించాలని,పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్.బిక్షపతి,రాష్ట్ర ప్రతినిధి జహంగీర్,పలు భాష పండితులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ గురించి సమీక్షించిన కలెక్టర్



కామారెడ్డి, డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో 07.01.2026 నుండి 09.01.2026 వరకు జరుగు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ సంబంధించిన జిల్లా స్థాయి సమావేశము నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ మెడికల్ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ , మున్సిపల్ డిపార్ట్మెంట్ సంబంధించినటువంటి జిల్లా స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సఫలీకృతం చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కావలసిన సూచనలు విష నిర్దేశము చేశారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజాస్వామ్య హత్య చేస్తుంది

**-బీఆర్ఎస్ నిలబడేది,కలబడేది ప్రజల కోసమే**

**-తెలంగాణ ప్రజల గొంతు ఈరోజు నొక్కివేయబడింది, ప్రజల తరపున ప్రశ్నించడమే నేరమైపోయింది**

**-ప్రశ్నిస్తే అరెస్టులు,ఇదేనా రేవంత్ రెడ్డి సర్కార్ పాలన**

**-బీఆర్ఎస్ సర్పంచుల అసెంబ్లీ ముట్టడి విఫలం చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్న రేవంత్ సర్కార్**

కోదాడ : డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)



పాత సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రజాస్వామ్యాన్ని నొక్కివేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ పై మరో ఉద్యమానికి సిద్ధమవుతాం బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం.గ్రామ పాలనకు వెన్నెముకలైన పాత సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు నేటికీ చెల్లించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ దారుణ వైఫల్యానికి నిదర్శనం. కోట్ల రూపాయల విలువైన పెండింగ్ బిల్లులు ఉండగా, గ్రామాల్లో అప్పుల పాలైన సర్పంచులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ సమస్యపై ప్రభుత్వాన్ని హెచ్చరించేందుకు,ప్రజాస్వామ్య పద్ధతిలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచుల సంఘం సోమవారం అసెంబ్లీ ముట్టడి చేపట్టగా, ఎక్కడికక్కడ మా పార్టీ నాయకులు, పాత సర్పంచులను ప్రివెంటివ్ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని చాటుతోంది.గ్రామాల్లో జరిగిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, భవనాల నిర్మాణాలు వంటి పనులకు సంబంధించిన పాత సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం, పనులు చేసినప్పటికీ డబ్బులు రాకపోవడంతో సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యల దాకా వెళ్లే పరిస్థితి.గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోవడానికి ప్రధాన కారణంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన.సర్పంచుల గౌరవాన్ని కాపాడడంలో విఫలమైన ప్రభుత్వం. ఇవన్నీ ప్రభుత్వ ఘోర వైఫల్యాలు.ఈ అంశాలపై శాంతియుతంగా నిరసన తెలుపుతే అరెస్టులు చేయడం ద్వారా ప్రజల సమస్యలను వినకుండా పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యం మరోసారి బయటపడింది. వెంటనే పాత సర్పంచుల పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేసి సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి. ప్రభుత్వం స్పందించకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ పార్టీహెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొంగల లక్ష్మీనారాయణ,శెట్టి సురేష్ నాయుడు, పొట్టా విజయ కిరణ్,బెల్లంకొండ బ్రహ్మం, మండల మాజీ కో ఆప్షన్ షేక్ ఉద్దండు, గుగులోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ కు పటిష్ట చర్యలు







**-భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి**

**-10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు**

**-యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

సాగు చేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీ పై ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరా లో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందించిన వెంటనే స్టాకు పంపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు.యాప్ వినియోగం లేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సెల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. భారీ సబ్సిడీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, సకాలంలో యూరియా పంపిణీ 70 లక్షల మంది రైతుల సంబంధించిన సున్నితమైన అంశమని, దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సి.ఎస్ సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి, ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు మీడియా కు అందిస్తూ సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడ ఎటువంటి కొరత లేదని, మొత్తం 11 వేల 912 సెల్ పాయింట్ల ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామన్నారు. మహబూబ్ నగర్ , జనగాం, నల్గొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా డిఫరెన్స్ జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,**

యూరియా బుకింగ్ యాప్ ద్వారా పెద్దపెల్లి జిల్లాలో 22 వేల మంది రైతులు దాదాపు 60 వేల యూరియా బ్యాగులను బుక్ చేశారని తెలిపారు. రైతులు ఎకరానికి కేటాయించే యూరియా బస్తాల సంఖ్య పెంచాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. యాప్ వినియోగం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, యూరియా బుకింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జనగామలోకంకర మిషన్ నిలిపివేయుటకోరకు కలెక్టర్ కు ఫిర్యాదు

కామారెడ్డి ,డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిబిపేట మం జనగామ గ్రామానికి చెందిన వడ్డెర కులస్థులము మా జీవన మనుగడ కొరకు బండలు రాళ్లు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాము కనుక మకు ఉపాధి లేకుండా కంకర మిషన్ వేస్తున్నారు కావున మా యందు దయతలచి మానవతా దృక్పథంతో ఆలోచించి అట్టి కంకర మిషన్ ను నిలిపివేయ లని వారు కోరారు. కంకర మిషన్ చుట్టూ దాదాపు 350 ఎకరాల వ్యవసాయ భూములు కలవు కంకర మిషన్ వాళ్ళు చేసే బ్లాస్టింగ్ వల్ల వ్యవసాయ భూములలో ఉన్నటువంటి బోరు బావులు దెబ్బతినే ప్రమాదం ఉన్నది కావున మేము వ్యవసాయ పనులు చేసుకోలేము అలాగే వాతావరణ కాలుష్యం ఏర్పడి కంకర మిషన్ డస్ట్ ద్వారా పంటలు పండే అవకాశం లేదు రైతు మనుగడ కష్టం అవుతుంది. కావున చుట్టూ ప్రక్కల వ్యవసాయ క్షేత్రాలను దృష్టిలో పెట్టుకొని రైతుకు సహకారం అందించగలరని మా రైతు మనుగడకు సహకరించి దేశ అభివృద్ధికి సహకరించాలని బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు జిల్లా కలెక్టర్ ను కోరారు.

# కడవెండిలో ఘనంగా తిరు కుటుంబం చర్చి పండుగ

**-హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల, డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక):



క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని జమండలంలోని కడవెండిలో తిరుకుటుంబం చర్చి (గుడు పండుగ)వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తిరు కుటుంబం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగ తర్వాత కడవెండి గ్రామంలో క్రైస్తవులు తిరు కుటుంబం చర్చి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీ గా వస్తున్నది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి దయాకర్ రావు హాజరు కాగా తీరు కుటుంబం చర్చిలో ప్రభువు ఆశీర్వాదం పొందారు. ఆయనకు ఫాదర్స్ ప్రత్యేకంగా ప్రార్థన చేసి ప్రభువు దీవెనలు అందించారు.కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# యూరియా సబ్సిడీ ఎత్తివేసేందుకే స్లాట్ బుకింగ్ విధానం

**-రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు**
**-ఎంసిపిఐ ఋయురి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నల్లబెల్లి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని యూరియా పై రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేసేందుకు స్లాట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసిపిఐఋయురి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యు) మండల ముఖ్య కార్యకర్త సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . రైతులకు ఎరువులు సకాలంలో అందక ఈ ఏడాది అష్ట



కష్టాలు పడ్డాదని , ఇది చాలదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు . ఈ విధానంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని అన్నారు . పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయరంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు .గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్ రైతాంగం తీవ్ర నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు , పురుగుమందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షరతులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు .ఈసమావేశంలో ఎంసిపిఐఋయురి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , కుసుంబ బాబూరావు , డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు .

# యువకుడి హఠాత్ మరణంఠ రెండు గ్రామాల్లో విషాదఛాయలు

**-జ్వరంతో ఆసుపత్రికి అంబులెన్స్‌లోనే ప్రాణాలు విడిచిన చింటూ.**

హుజురాబాద్ డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలో చోటుచేసుకున్న విషాద ఘటన రెండు గ్రామాలను ఒక్కసారిగా శోకసంద్రంలోకి నెట్టింది. అమ్మనగుర్తి (గుండ్లపల్లి) గ్రామానికి చెందిన, ప్రస్తుతం శలపల్లి ఇందిరానగర్ గ్రామంలో నివాసం ఉంటున్న యువకుడు ఎర్ర చరణ్ (చింటూ) నేడు హఠాత్తుగా మృతిచెందాడు. ఈ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు గుండెలవిసేలా విలపిస్తున్నారు. ఎర్ర చరణ్ అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా, ఆప్యాయతతో పలకరించే స్వభావంతో, ఒక మంచి స్నేహితుడిగా గ్రామాల్లో మంచి పేరు సంపాదించుకున్నాడు. ఎవరికైనా అవసరం వస్తే ముందుండి సహాయం చేసే వ్యక్తిగా చింటూ పేరుంది. అలాంటి యువకుడి అకాల మరణం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది.



వివరాల్లోకి వెళితే, గత కొన్ని రోజులుగా చరణ్ తీవ్రమైన జ్వరంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పరిస్థితి విషమంగా ఉందని నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎం.జి.ఎం ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో అంబులెన్స్‌లో తీసుకువెళ్తుండగా, మార్గమధ్యలోనే చరణ్ ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనతో చరణ్ సొంత గ్రామమైన అమ్మనగుర్తి (గుండ్లపల్లి) లోనూ, ప్రస్తుతం నివాసం ఉంటున్న శలపల్లి ఇందిరానగర్ గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడి మరణ వార్త విన్న వెంటనే పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చి, కుటుంబాన్ని ఓదార్చారు. తోటి స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, తమ స్నేహితుడి జ్ఞాపకాలను తలుచుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యువ వయసులోనే చరణ్ మృతి చెందడం రెండు గ్రామాలకు తీరని లోటుగా మారింది. అతని మంచితనం, స్నేహభావం, సేవా మనసు ఎప్పటికీ గుర్తుండిపోతాయని గ్రామ పెద్దలు భావోద్వేగంగా తెలిపారు. ఈ విషాద ఘటనతో గ్రామాల్లో నిశ్శబ్దం నెలకొని, ప్రతి ఇంటా చరణ్ మృతి పట్ల చర్చ జరుగుతోంది. ఒక యువ ప్రాణం ఆగిపోవడంతోఠరెండు గ్రామాల విషాద ఛాయలు నెలకొన్నాయి.

## కర్ల రాజేష్ మరణంలో కారణమైన ఎస్సై సురేష్ రెడ్డి పై ఏ చర్యలు తీసుకున్నారు అధికారికంగా జిల్లా ఎస్పీ ప్రకటించాలి

**- భాద్యులైన పోలీస్ అధికారులందరిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద, హత్య యత్నం క్రింద అరెస్ట్ చేయాలి.**
**- కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం కొనసాగిస్తాం**

చిలుకూరు డిసెంబర్ 29: ( తెలంగాణ పత్రిక )

దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐ,బాద్యులైన పోలీస్ లందరిపై ఎస్సి, ఎస్టి, అట్రాసిటీ చట్టం, హత్య యత్నం క్రింద కేసులు నమోదు చేసి కేసుపై నిర్లక్ష్యం వహించిన డిఎస్పీ, ఎస్పీ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు చిలుకూరు మండల కేంద్రంలో గత 7 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షల సందర్భంగా ఎమ్మార్పియస్ నాయకులు మాట్లాడుతూ. కర్ల



రాజేష్ మరణంలో కారణమైన చిలుకూరు ఎస్సై పై ఏ చర్యలు తీసుకున్నారో అధికారికంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఎస్పీ కి దళిత బిడ్డ ప్రాణాలంటే లెక్క లేకుండా ఉన్నాడని ఘటనలో భాద్యులైన పోలీస్ అధికారులందరిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద, హత్య యత్నం క్రింద తక్షణమే అరెస్ట్ చేయాలి అని అన్నారు. కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం కొనసాగిస్తామని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. దీక్షలలో ఎం.ఎస్.పి. జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావ్ మాదిగ, ఎం.ఎస్.పి. నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,స్థానిక నేతలు ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం.ఎస్.పి.హుజూర్ నగర్ ఇంచార్జీ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ,సిద్దెల శ్రీనివాస్ మాదిగ,కందుకూరి కృష్ణ మూర్తి మాదిగ,మాతంగి మురళి మాదిగ,మేరిగ రామారావ్ మాదిగ,మల్లేపంగు అశోక్ మాదిగ,గజ్జి వీర బాబు మాదిగ,గిద్దె మనోజ్ మాదిగ,ముదిగొండ నరేష్ మాదిగ,సిద్దెల పిచ్చయ్య మాదిగ,నందిగామ సైదులు మాదిగ,ముదిగొండ గురువయ్య మాదిగ,నందిగామ మల్లయ్య మాదిగ,మందుల సత్యం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొటెస్టాండ్ క్రిస్టియన్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు యేసయ్య**

కోదాడ : డిసెంబర్ 29 ( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ట క్రిస్టియన్లకు సంబంధించిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డితో ప్రస్తావించి వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ స్పందించి హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ప్రొటెస్టెంట్ క్రిస్టియన్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ వస్తున్నారని వారిని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ముఖ్యంగా నామినేటర్ పదవుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ప్రతిస్టెంట్ క్రైస్తవులకు ఇచ్చేలా



చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా క్రిస్టియన్ ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన రాష్ట్ర తెలంగాణ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకులు గోనే సాల్మన్ గా రాజ్ కు ప్రభుత్వ నామినేట్ చైర్మన్ పోస్ట్ అదేవిధంగా వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గోనే సాల్మన్ రాజ్ 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేడు అనేక హోదాలలో పనిచేశారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చెందిన పాస్టర్లు క్రిస్టియన్ సంస్థల నాయకులు గోనే సాల్మన్ రాజు కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతున్నాం. కోదాడ నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యేసయ్య మాట్లాడుతూ. గోనె సాల్మన్ రాజ్ నాయకత్వాన్ని రాష్ట్ర క్రైస్తవ నాయకులు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వంటపాక జానకి, మాజీ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు కోదాడ నియోజకవర్గం అసోసియేషన్ కోఆర్డినేటర్ సుందర్ రావు, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ రాజేష్,కోదాడ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్, నడిగూడెం మండల అధ్యక్షులు ఏసురత్నం ఇతర అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ మూసాపేట హోటల్ దేవి గ్రాండ్ లో మియాపూర్ కు చెందిన ప్రముఖ రియల్టర్ మరియు బిల్డర్ గోగా సత్యనారాయణరాజు - కుసుమకుమారి ల మనమడు గోగా లలిత్ ఆదిత్య - లిఖితవల్లి ల కుమారుడు రుద్రాన్ష్ మొదటి పుట్టిన రోజు వేడుకల కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - స్వరూప దంపతులు హాజరై చిన్నారి రుద్రాన్ష్ ను ఆయురారోగ్యలతో నిండు నూరేళ్లు సంతోషంగా చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో డ్యాగల శ్యామ్ ప్రసాద్, డ్యాగల రాము, డ్యాగల రమణమ్మ, కస్తూరి, స్వరూప శారద, జ్యోతిర్మయి, కమల్ సాయి, రితిష్ కుమార్, భావఘ్ను, మనోఘ్న తదితరులు పాల్గొన్నారు.



## గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ కి

**-శుభాకాంక్షలు తెలిపిన గీసుగొండ మండల్ మీ సేవ నిర్వాహకులు**

పరకాల/గీసుకొండ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక



గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ కి శుభాకాంక్షలు గీసుగొండ మండల్ మీ సేవ నిర్వాహకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కోట ప్రమోద్, మేకల యాకుబ్, దేవులపెల్లి మహేందర్, జనార్ధన్ చెర్ల రాజు రఘు , నవ , తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన గీసుగొండ మండల్ మీ సేవ నిర్వాహకులు

పరకాల/గీసుకొండ డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

గీసుగొండ తహసీల్దార్ ఎండీ. రియాజుద్దీన్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు గీసుగొండ మండల్ మీ సేవ నిర్వాహకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కోట ప్రమోద్, మేకల యాకుబ్, దేవులపెల్లి మహేందర్, జనార్ధన్ చెర్ల రాజు రఘు , నవ , తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి పట్టణ శివారులో వైకుంటపురంలో బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ



సంగారెడ్డి డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంటపురంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ సోమవారం బందోబస్తును పరిశీలించారు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్య గౌడ్ పట్టణ సిఐ రామనాయుడు కూడా పాల్గొన్నారు. వైకుంటపురం వచ్చే ప్రజలందరికీ బందోబస్తుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలపడం జరిగినది. ఏమాత్రం అవకతవకలకు పాల్పడితే కడిగి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతివారు జూలైలలో వెళ్ళి దర్శనం చేసుకుని రావాలని లేదనుకుంటే అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి ఈ క్షేత్రంలో అందరూ సమానులే కాబట్టి క్యూలైన్ల ప్రకారం దర్శనం చేసుకొని తిరిగి రావాలని ఆయన తెలిపారు.

## చర్లపాలెంలో గ్రామంలో పరామర్శలు



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన జిగజర్ల కృష్ణ భార్య జిగజర్ల జమున చిత్రపటానికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు కిందపడటంతో చేయి విరిగిన ధర్మారపు సాయిలును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. రెండు కాళ్లు లేని సాయిలుకు నడవడానికి అవసరమైన చేతి కర్రలు కొనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉపసర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు



ఇల్లంతకుంట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ, చలో హైదరాబాద్ ధర్నాకు సంబంధించి ఎలాంటి కార్యక్రమం లేకపోయినా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తమను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. తమకు నెలకు 18, వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## రాత్రిపూట( నైట్ హలుట్ ) బస్సులు నడపండి

-డిపో మేనేజర్ నోకోరిన బీబీ పేట సర్పంచ్



కామారెడ్డి, డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని పలు గ్రామాలకు నైట్ ఆల్ట్ బస్సులను గతంలో నడిపిన విధంగా నడపాలని బిబిపేట సర్పంచ్ ఏదుల సాత్విక బస్ డిపో మేనేజర్ ని కలిసి వినతి పత్రాన్ని అందించారు ఆర్టీసీ అధికారులు విన్నపాన్ని తీసుకొని సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు బస్సులు నడపండి అని డిపో మేనేజర్ కు వినతి

బీబీపేట మండలంలోని రామ్ రెడ్డి పల్లి యాడవరం గ్రామాలకు నైట్రేట్ బస్సులను గతంలో నడిపిన విధంగా నడపాలని బిబిపేట సర్పంచ్ ఏదుల సాత్విక బస్ డిపో మేనేజర్ ని కలిసి వినతి పత్రాన్ని అందించారు ఆర్టీసీ అధికారులు విన్నపాన్ని తీసుకొని సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## రాంపూర్ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 29.

కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన సంకి బాయి శంకర్ ను కోటగిరి మండల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ.... తోటి మిత్రుడైన శంకర్ సతీమణి సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఆమెకు యూనియన్ తరపున సర్పంచిగా ఎన్నికైనందుకు శు భాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవీ సింగ్ నారాయణ కిషన్ కోటగిరి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్14 ఖో ఖోకు పెద్దలింగాపూర్ విద్యార్థిని గౌతమి ఎంపిక

ఇల్లంతకుంట డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక



ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల మండలం కథలాపూర్‌లో నవంబర్ 11న నిర్వహించిన అండర్14 ఖో ఖో పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా బాలికల జట్టు ప్రాతినిథ్యం వహించింది. ఈ పోటీల్లో పెద్దలింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని కొమ్ముల గౌతమి అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు ఈ నెల 29వ తేదీ నుంచి జనవరి 1వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా వికారాబాద్‌లో జరగనున్నాయి. రాష్ట్రస్థాయికి ఎంపికైన గౌతమిని, ఆమెకు ఉత్తమ శిక్షణ అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంద్రకారి రాజు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. పెద్దలింగాపూర్ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చినందుకు రాజు సార్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అభినందించారు.

# వందేళ్ల నాటి వేపచెట్టుకు తప్పిన ముప్పు

-సమయస్ఫూర్తి చాటిన గ్రామపంచాయతీ సిబ్బంది

కొడిమ్యాల, డిసెంబర్ 29.తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఒక పురాతన వేపచెట్టుకు పెను ప్రమాదం తప్పింది. సుమారు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ భారీ వృక్షం వేర్ల భాగంలో సోమవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే, గ్రామపంచాయతీ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పి ఆ వృక్షం సజీవంగా నిలిచింది. వాకర్స్ అప్రమత్తతతో నిలిచిన ప్రాణం ప్రభుత్వ పాఠశాల మైదానంలో ప్రతిరోజూ ఉదయం వాకింగ్ చేసే స్థానికులు, వేపచెట్టు కింది భాగం నుండి పొగలు, మంటలు రావడం గమనించారు. లోపలి వరకు వేర్లు కాలిపోతుండటాన్ని చూసి వారు వెంటనే అప్రమత్తమై గ్రామ సర్పంచికి సమాచారం



అందించారు. అనివార్య కారణాల వల్ల. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యుద్ధప్రాతిపదికన మంటలార్పిన సిబ్బంది. సమాచారం అందిన వెంటనే సర్పంచి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది వాటర్ ట్యాంకర్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. చెట్టు వేర్ల లోపల మండుతున్న మంటలను ట్యాంకర్ సహాయంతో నీళ్లు పోసి పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు పైకి వ్యాపిస్తే వందేళ్ల నాటి వృక్షం నేలకూలే ప్రమాదం ఉండేదని, సమయానికి నీళ్లు చల్లడంతో ముప్పు తప్పిందని పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు. గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రామంలో గ్రామ యువకులు సైతం సిబ్బందికి చేదోడు వాదోడుగా నిలిచారు. అభినందనల జల్లు పాఠశాల ఆవరణలో నీడను ఇస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఆత్మీయ నేస్తంగా ఉన్న ఈ పురాతన వృక్షాన్ని కాపాడినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పంచాయతీ సిబ్బందిని యువకులను ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పశువులు పక్షులకు హాని కలిగించే చైనా మాంజను అమ్మితే కఠిన చర్య లు తీసుకుంటాం

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో పక్షులు, పశువులు, సాధారణ ప్రజలతో పాటు ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర సోమవారంతెలిపారు. గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయపడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని ఘటనల్లో చైనా మాంజా ప్రాణాపాయ పరిస్థితులకు కూడా దారితీసిందన్నారు. నిషేధిత మాంజాను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేయడమే కాకుండా, సంబంధిత వ్యాపార లైసెన్సులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.



**సాధారణ దారాన్నే వినియోగించాలి**

ప్రజలు పర్యావరణానికి, ప్రాణాలకు హాని కలిగించని సాధారణ దారాన్ని మాత్రమే ఉపయోగించి గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా, డయల్ 100, టాస్కోర్స్, సీసీఎస్ సీఐ శ్రీనివాస్ 8712686112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గత సంక్రాంతి పండుగ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో చైనామాంజా విక్రయానికి సంబంధించి పలు కేసులు నమోదు చేయగా రూ. 1.52 లక్షల విలువైన చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## పాడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి

-ఆధ్యాత్మికతను పెంచేది అయ్యప్ప మాల ధారణ

-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :

పడిపూజలో పాల్గొన్న మ ప్రజల్లో భక్తి విశ్వాసం ఆధ్యాత్మికతను పెంచేది అయ్యప్ప మాల ధారణ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు సోమవారం పట్టణ కేంద్రంలోని బట్టి కమల్ నారికేళ స్వామిగా 18వ సారి మాలధారణ చేసుకొని శబరిమల వెళుతున్న సందర్భంగా తన నివాసం వద్ద ఎంతో ఘనంగా పడిపూజను చేపట్టాడు. మంత్రి దయాకర్ మాట్లాడుతూ తనకు గురుస్వామి వెంకటేష్ శర్మ చంద్రమౌళి గురుస్వామి వారితో గత 30 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నదని తాను పర్వతగిరిలో, తొర్రూరులో, వర్ధన్నపేటలో కూడా పడిపూజలు నిర్వహిస్తూ పాల్గొన్నారు అని అత్యంత భక్తిశ్రద్ధలతో దీక్షను పూర్తి చేయాలని అన్నారు పడిపూజను ప్రముఖ గురుస్వామి సి వెంకటేష్ శర్మ కన్నుల పండుగగా



స్వామివారికి అభిషేకాలు పుష్పార్చన, గణపతి ,సుబ్రహ్మణ్య, అమ్మవారు ,అయ్యప్ప స్వామి వారల అష్టోత్తరాలను నిర్వహించారు . 18వ సారి మాల ధారణ చేసి నారీకేల స్వామికి వెళ్లే స్వామి యొక్క దీక్ష విశిష్టతను తెలియజేశారు .అయ్యప్ప దీక్షలో స్వాములు ఆచరించాల్సిన నియమాలను వనయాత్రలో పాటించాల్సిన జాగ్రత్తలను శబరిమలై లో ఉండే పడిమెట్ల విశిష్టతను, స్వాములు ఎలాంటి ఇబ్బందులు పడకుండా శబరిమల యాత్రను చేయాలని సూచించారు. శబరిమలైలో కాలుష్యం నివారణకు ప్లాస్టిక్ నిషేధించబడిందని స్వాములు గమనించాలన్నారు



శబరిమల లో నిన్నటి మండల పూజ వరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని చెప్పారు సంక్రాంతి కి మకర జ్యోతి దర్శనానికి వెళ్లే భక్తులు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలను చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి రేణిగుంట్ల శివ సీనియర్ స్వాములు వెయ్యి మంది పైగా స్వాములు, బట్టి కమల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాజు,గిద్దె రాంనర్సయ్య ఆలపించిన భక్తి సంగీత విభావారి స్వాములను ఎంతగానో ఆకట్టుకుంది

## కామారెడ్డి పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-చేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య



చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానం. అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలనఅని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు 50 లక్షలు 82 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య సమావేశం

భిక్కనూరు,డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో గల మండల మహిళా సమాఖ్య భవనంలో సమావేశం నిర్వహించారు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి గ్రామ సమాఖ్యల అధ్యక్షులు, క్లస్టర్ సీసీల తో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ క్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రవి కుమార్ మాట్లాడుతు బ్యాంకు లింకేజీ ద్వారా స్త్రీ నిధి రుణాలు, డ్వాక్రా సంఘలకు అప్పులు అధిక మొత్తంలో ఇస్తున్నామని తెలిపారు, సంఘాల ద్వారా తీసుకునేటువంటి రుణాలను సామాజికంగా ఆర్థికంగా ఎదగటానికి, బలోపేతం చేయటానికి వారు చేస్తున్నటువంటి వృత్తులను ప్రోత్సహిస్తూ దృష్టిలో



పెట్టుకొని అడిగిన వెంటనే రుణాలు మంజూరు చేస్తున్న మని తెలిపారు, ముఖ్యంగా వారి వృత్తులైనటువంటి వ్యవసాయం, వ్యవసయేతర జీవనోపాదులు, లైవ్ స్టాక్, పెరటి కోళ్ల పెంపకం, మేకల,గొర్రెల పెంపకం,బర్ల పెంపకం,మొదలగు పని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు, ఈ క్రమంలోనే సకాలంలో తీసుకున్నటువంటి బ్యాంకు రుణాలు, ఎన్,పి,ఏ రికవరీ సమయం ప్రకారం చెల్లించాలని తెలిపారు,ఈ క్రమంలో ఏ,పీ,ఎం సాయిలు మాట్లాడుతు నూతన గ్రామ సంఘల భవన నిర్మాణాలు, యూనిఫామ్ చీరల పంపిణీ గురించి పలు అంశాలపై వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రవుల్, మండల మహిళ సమైక్య కార్యదర్శి లక్ష్మి ,మండల కోశాధికారి సునీత, అకౌంటెంట్ అన్నపూర్ణ, క్లస్టర్ సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన దిలీప్ తాళ్లూరి

**ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ తరపున పోటీ**

తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం బ్యూరో

ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఎఫ్.ఎల్.పి) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దిలీప్ తాళ్లూరి సోమవారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపుతూ తమ మద్దతును ప్రకటించారు.నామినేషన్ దాఖలు అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ తాళ్లూరి మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం, వృత్తి భద్రత, గౌరవ



పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిఆర్ పీసీ సెక్షన్ 41ఏ, బి ఎన్ ఎన్ ఎస్ సెక్షన్ 35(3) వంటి కీలక అంశాలపై అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తు చేస్తూ, న్యాయవాదులు అనవసర వేధింపులకు గురికాకుండా చట్టపరమైన బలమైన రక్షణ అవసరమని అన్నారు.అదేవిధంగా న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా పథకాలు, కుటుంబాలకు భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలుకావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, వాటిని అరికట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తాను నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలపై బలమైన స్వరం వినిపిస్తూ, పారదర్శకతతో కూడిన కార్యాచరణ చేపడతానని దిలీప్ తాళ్లూరి తెలిపారు. న్యాయవాదుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని పేర్కొంటూ, బార్ కౌన్సిల్‌ను మరింత క్రియాశీలకమైన, స్పందనాత్మక సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వైకుంఠ ఏకాదశి రోజు అను సరించే నియమాలు

కవిఉమాశేషారావువైద్య

కామారెడ్డి, డిసెంబర్ 29,(తెలంగాణ పత్రిక ప్రతిని ధి)

26 ఏకాదశు లు ఉంటాయి. ఒక సంవత్స రం లో 24 + అధికమాసంలో 2.వీటి అన్నిటిలో వైకుంఠ ఏకాదశి చాలా ప్రత్యేకం. మార్గశీర్ష బహుళ ఏకాదశిని వైకుంఠ ఏకాదశిఅనీ, ముక్కోటిదేవతలు తిరిగే తిథి కనుక ముక్కోటిఏకాదశి అనీ, పరమై కాదశి అనీ,సాక్షాత్తూ విష్ణుస్వ రూపం కనుక కృష్ణఏకాదశి అనీ అంటారు.నారాయణుడు పాలసముద్రము లో కార్తీక మాసం శుక్లపక్ష ద్వాదశి నాడు నిద్రలేస్తాడు. లేచాక మార్గశిర శుక్ల ఏకాదశి వరకు లోక పోష ణ కొరకు సంచారం చేస్తాడు. ఆ సమయంలో ఆయనని ఆరాధించి,ఉపాస న చేసిన వాళ్ళని రక్షించడం కోసం వైకుంఠం విడిచి, ఒక రూపం ధరించి వైకుంఠానికి ఉత్తర దిక్కున ఉన్నటువంటి7ద్వారా లు తెరుచుకుని బయటకు వస్తాడు. అలా లోక రక్షణ కొరకు బయటకు వచ్చే తిథి కనుకే ‘వైకుంఠ ఏకాదశి’ అని అంటారు. ఉపవాసం చేయ గలగిన వారుఉపవాసంచేయా లి, అసలు ఏమీ తినకుండా



ఉపవాసం చేయరాదు. అది నిరాహార దీక్ష కింద లెక్క. కను క ఈ శరీరం నిలబడడానికి ఆహారంఅవసరంఅయినంతమాత్రమే అనగా పళ్ళ,పాలు వంటివి తిని ఆ రోజంతా ఆ విష్ణునామస్మరణ,శివనామ స్మరణ చేసుకోవాలి. జాగరణ చేయగలగినవారు జాగరణ చేయడం చాలా మంచిది. జాగరణ అనగా కునుకు వేయకుండా ఆ భగవన్నా మస్మరణ చేస్తూ గడపాలి. పూర్తిగా జాగారం చేయలేని వారు కనీసం రాత్రి12 గంటల వరకు ఉండి కూడా పూర్తిగా జాగరణ చేసిన ఫలితం వస్తుంది.ఈ రోజున బంగారం దానంచేస్తే గొప్ప కీర్తి వస్తుంది. వెండి దానం చేసినవారి వంశం వృద్ధి చెందుతుంది. భూదానం చేస్తే దివ్య విమానం ఎక్కి వైకుంఠం చేరుకుంటారు. ఇవేమీ చేయ లేని వారు ఒక బ్రాహ్మణ కుటుంబం తినడాని కి సరిపోయేలా స్వయంపాకం ఇవ్వాలి.ఉత్తర ద్వార దర్శనం చాలా ముఖ్యమైనది. ఈరో జున ఆ విష్ణువు ఉత్తర ద్వారం గుండా వచ్చి దేవతలను, ఆయనని నమ్మి ఉపాసన చేసిన వారిని రక్షిస్తాడు. ఉత్తర దిక్కు దేవతల స్థానం. దేవాల యం లో ఈ రోజున ఉత్తరద్వా రం నుండి వెళ్ళి విష్ణు దర్శనం చేయడం వలన ఇహలోకంలో ఋణ విముక్తి, భూ అభివృద్ధి అవుతుంది. భార్యాభర్తల మ ధ్యమనస్పర్ధలుతొలగుతాయి. కుటుంబం అభివృద్ధి అవుతుం ది. మోక్షం వస్తుంది. ఒకవేళ ఉత్తర ద్వార దర్శనం చేసుకో లేక పోతే విష్ణు, శ్రీలలిత, శ్రీకృష్ణ, గణపతి, శివ సహ స్ర నామాలలో ఏదైనా భక్తితో పారాయణ చేసు కోవాలి. అ లా చేస్తే అన్ని దోషాలు తొలగు తాయి.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి....జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి డిసెంబర్ 29 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి

సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.40 లక్షల వ్యయంతో నాలుగు పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య, టి జి ఐ ఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు గాను రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు పారిశుద్ధ్య వాహనాలను (ట్రాక్టర్లు) మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో పీజీ ఐఐసీచైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణాన్ని పరిశు భ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశు ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి పని మరింత సులభంగా, వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలనుఅందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ, తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు. అదేవిధంగా, సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, ఆ బీమా పాలసీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు.పారిశుధ్య సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని



ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదవశాత్తు తాత్కాలిక వైకల్యం, శాశ్వత వైకల్యం కలిగిన లేదా మరణించిన సందర్భాల్లో ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా బాధితుడు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా సిబ్బందికి భద్రతా భావం పెరుగుతుందని, వారి కుటుంబాలకు కూడా భరోసా కలుగుతుందని నిర్మలా జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు తీసు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ఏఈఓ ‘సయ్యద్ అక్రమ్’ కీలక సూచన: సబ్సిడీపై వేప నూనెను వినియోగించుకోండి

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 28 :

పంటను ఆశించే చీడపీడల నుండి రక్షణ పొందేందుకు రసాయన మందుల కంటే ప్రకృతి సిద్ధమైన వేప నూనె ఎంతో శ్రేయస్కరమని కవ్వాల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (రూజూా) సయ్యద్ అక్రమ్ తెలిపారు. సోమవారం దేవునిగూడలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. మొక్కజొన్న, వరి వంటి పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వేప నూనెను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పురుగుల నివారణకు బ్రహ్మాస్త్రం! ప్రస్తుతం పంట పొలాల్లో ముఖ్యంగా మొక్కజొన్నను పట్టి పీడిస్తున్న కత్తెర పురుగు, వరిలో మొగ్గి పురుగు మరియు వివిధ రకాల కీటకాల ఉధృతిని అరికట్టడానికి వేప నూనె ఒక ‘బ్రహ్మాస్త్రం‘ లా పనిచేస్తుందని ఏఈఓ వివరించారు. తక్కువ ఖర్చు – ఎక్కువ లాభం: మార్కెట్లో లభించే ఖరీదైన పురుగుమందుల భారాన్ని తగ్గించుకోవడానికి ఇది సరైన మార్గం. పర్యావరణ హితం: భూసారాన్ని కాపాడుతూనే, హానికర పురుగులను



పారద్రోలవచ్చు. రైతు వేదిక వద్ద పంపిణీ.. కవ్వాల్ క్లస్టర్ పరిధిలోని రైతులందరికీ దేవునిగూడ రైతు వేదిక వద్ద వేప నూనె అందుబాటులో ఉంచామని సయ్యద్ అక్రమ్ పేర్కొన్నారు. “రైతులు తమ పంటలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. పురుగుల ఉధృతి పెరగకముందే వేప నూనెను పిచికారీ చేయడం వల్ల పంట నష్టాన్ని నివారించవచ్చు. ఆసక్తి గల రైతులు తక్షణమే రైతు వేదికను సంప్రదించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రాయితీని పొందాలి.“ సయ్యద్ అక్రమ్, ఏఈఓ, కవ్వాల్ క్లస్టర్.

# మియాపూర్‌లో ఇద్దరు డ్రగ్ పెడ్లర్ల అరెస్ట్

## 10.5 గ్రాముల ఎం డి ఎం ఏ. డ్రగ్ ను స్వాధీనం..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 29, (తెలంగాణ పత్రిక)

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మియాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఇద్దరు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.5 గ్రాముల ఎం డి ఎం ఏ. డ్రగ్‌ను మియాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నమ్మకమైన సమాచారం మేరకు, ఇద్దరు వ్యక్తులు నూతన సంవత్సరం సందర్భంగా అక్రమంగా ఎం డి ఎం ఏ. డ్రగ్‌ను వినియోగదారులకు విక్రయించేందుకు కలిగి ఉన్నారన్న సమాచారం అందడంతో, మియాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.దవిచారణలో, నిందితులు 27.12.2025 న ముంబై నుండి ఎం డి ఎం ఏ. డ్రగ్‌ను తెచ్చి, హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల సమయంలో విక్రయించి ఆర్థిక లాభం పొందాలనే ఉద్దేశంతో ఉన్నట్లు వెల్లడైంది. ఈ ఘటనపై క్రైం నెం.1957/2025, ఎన్ డి పి ఎస్. యాక్ట్ సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(సి) కింద కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి, డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ సరఫరా మూలాలు, ఇతర సంబంధిత నెట్‌వర్క్‌లను గుర్తించేందుకు మరింత దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల వివరాలు: కేతావత్ రవి, తండ్రి: కె. మణ్యం, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రీ, నివాసం: మహారాష్ట్ర రాష్ట్రం.జెర్పుల రవి, తండ్రి: రాములు, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: మహారాష్ట్ర రాష్ట్రం.ఈ అరెస్టులు రిటిరాజ్, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మాధాపూర్ జోన్, సైబరాబాద్ పర్యవేక్షణలో జరిగాయి. ఎస్ డి రిటిరాజ్, ఐపీఎస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,మాధాపూర్ జోన్, సైబరాబాద్..

# ట్రాఫిక్ అడ్వైజరీ సైబరాబాద్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 29,(తెలంగాణ పత్రిక)

నూతన సంవత్సరం సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సూచనలు, నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31, 2025 న ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు క్రింది ఆంక్షలు, మార్గదర్శకాలను ప్రజా ప్రయోజనార్థం జారీ చేశారు. 1) క్యాబ్ / టాక్సీ / ఆటో రిక్షా డ్రైవర్లకు (కాంట్రాక్ట్ క్యారేజెస్). అన్ని క్యాబ్, టాక్సీ, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలి. ప్రయాణికులను ఎటువంటి కారణంతోనూ తిరస్కరించరాదు. ఇది మోటార్ వాహనాల చట్టం : 1988 సెక్షన్ 178 కింద నేరం. ప్రయాణాన్ని తిరస్కరిస్తే ఈ : చలాన్ ద్వారా జరిమానా విధించబడుతుంది. ఇటువంటి ఫిర్యాదులను ప్రజలు వాట్సాప్ నంబర్: 9490617346 కు వాహన నంబర్, సమయం, ప్రదేశ వివరాలతో పంపవచ్చు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించడం, అధిక చార్జీలు డిమాండ్ చేయడం నిషేధం. 2) బార్లు / పబ్‌లు / క్లబ్‌లకు : తమ ప్రాంగణంలో మద్యం సేవించిన తర్వాత కస్టమర్లు మత్తులో వాహనం నడిపేందుకు అనుమతిస్తే, సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నేరానికి సహకరించిన వారిగా కేసులు నమోదు చేస్తారు. మద్యం సేవించి వాహనం నడిపే ప్రమాదాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలి. ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేయాలి. మత్తులో ఉన్న వ్యక్తులు వాహనం నడపకుండా ఖచ్చితంగా అడ్డుకోవాలి. 3) సాధారణ ప్రజలకు : రాంగ్ సైడ్ డ్రైవింగ్, అక్రమ పార్కింగ్, అధిక వేగం, సిగ్నల్ జంప్, హెల్మెట్ లేకుండా ప్రయాణం వంటి ప్రమాదకర ఉల్లంఘనలను గుర్తించేందుకు ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేశారు. ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. సైబరాబాద్ పరిధిలోని అన్ని రహదారులపై సాయంత్రం 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తారు. వాహన పత్రాలు చూపించలేకపోతే వాహనాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంటారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. మైనర్ డ్రైవింగ్ లేదా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే, వాహన యజమాని మరియు డ్రైవర్ ఇద్దరిపై కేసులు నమోదు చేస్తారు. వాహనాలు స్వాధీనం చేసుకున్న సందర్భంలో, ప్రయాణానికి ప్రజలే స్వయంగా ఏర్పాట్లు చేసుకోవాలి. అధిక శబ్దంతో సంగీత వ్యవస్థలు ఉపయోగించడం నిషేధం, వాహనాలను స్వాధీనం చేసి ఆర్టీవో కి పంపిస్తారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కూడా వాహనాలు స్వాధీనం. వాహనాల్లో అధిక జనసాంద్రత, వాహనాలపై కూర్చుని ప్రయాణం, ప్రజా ప్రదేశాల్లో అల్లర్లు చేస్తే కఠిన చర్యలు. రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్, అధిక హారన్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేస్తారు. ప్రజలు స్వయంక్రమ బాధ్యతతో జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా ప్రయాణించాలి. 4) డ్రంక్ & డ్రైవ్ చేసినట్లయితే పరిణామాలు : మోటార్ వాహనాల చట్టం1988 సెక్షన్ 185 కింద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తారు. మొదటి సారి నేరం : రూ.10,000 జరిమానా / 6 నెలల వరకు జైలు రెండోసారి లేదా తదుపరి నేరం : రూ.15,000 జరిమానా / 2 సంవత్సరాల వరకు జైలు డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీనం చేసి ఆర్టీవో కి పంపించి సస్పెన్షన్ చేస్తారు. మొదటి నేరానికి 3 నెలల సస్పెన్షన్ రెండోసారి అయితే శాశ్వతంగా రద్దుమద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే భారతీయ న్యాయ సంహిత2023 సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్, సైబరాబాద్..



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# నూతన సంవత్సరం వేళ సైబరాబాద్‌లో

-( సి మరియు డి) వాహనాలపై నిషేధం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 29, (తెలంగాణ పత్రిక)




నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో 31.12.2025 / 01.01.2026 మధ్య రాత్రి ప్రజల భద్రత దృష్ట్యా క్రింది ఆంక్షలు విధించబడుతున్నాయి. సైబరాబాద్ సిటీ పోలీస్ చట్టం సెక్షన్ 7(1) మరియు హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం 1348-ఎఫ్ లోని సెక్షన్ 21(1)(బి) ప్రకారం నాకు కలిగిన అధికారాలను వినియోగించి, నేను అవినాష్ మోహంతి, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో క్రింది ఆంక్షలను అమలు చేస్తున్నట్లు తెలియజేస్తున్నాను: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు లోపల, రాత్రి 10:30 గంటల నుంచి ఉదయం 02:00 గంటల వరకు అన్ని నిర్మాణ, మల్బా (సీ మరియు డి) రవాణా వాహనాలపై నిషేధం విధించబడింది. ఈ ఆంక్షలు కేవలం 31.12.2025 / 01.01.2026 మధ్య రాత్రికే వర్తిస్తాయి. ప్రజలు పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరడమైనది. నింగిలోపోలీస్ కమిషనర్ సైబరాబాద్..

# దయాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు

- సమస్యల పరిష్కారానికి వినతి



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష్ణ, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి ప్రధమ ప్రాధాన్యత

-విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం

-ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

-ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి



( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రజా సంక్షేమం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతని ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల వింటూ తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదేళ్లు అపరిస్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనేక ఏళ్ళు అన్ని రంగాల్లో అస్తవ్యస్తమయాయని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి దిశగా సాగుతున్నట్లు వెల్లడించారు. అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు,ఎరువులు, సకాలంలో అందిస్తూ అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

-రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు

సంగారెడ్డిడిసెంబర్ 29 తెలంగాణ పత్రిక ప్రతినిధి





రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. జనవరి 01 వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికాబద్దంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలని కోరారు. రోడ్డు ప్రమాద బాధితులకు త్వరితగతిన పరిహార మందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2023 నుండి 2025 వరకు జిల్లాలో జరిగిన యాక్సిడెంట్ లు, క్షత గాత్రులు, చనిపోయిన వారు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో నమోదైన కేసులు తదితర వివరాలను ఆయన వెల్లడించారు. 2026 లో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ డివిజినల్ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఆర్టీసీ, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖాకీ డ్రెస్సులో కరుణామయులు: జన్నారంలో మతిస్థిమితం లేని మహిళకు ప్రాణదాతలైన పోలీసులు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 28:



సాధారణంగా పోలీస్ అంటే కఠినత్వం, లాఠీ, కేసులు గుర్తుకు వస్తాయి. కానీ ఆ ఖాకీ చొక్కా వెనుక కరుణతో నిండిన ఒక నిఖార్సైన మనిషి ఉంటాడని జన్నారం పోలీసులు నిరూపించారు. అనాథగా, అచేతనంగా పడి ఉన్న ఒక అభాగ్యురాలికి వారు చూపిన చొరవ ఇప్పుడు ఊరందరి మనసు గెలుచుకుంది. నిస్సహాయ స్థితిలో ఆ అభాగ్యురాలు.. జన్నారం బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా మతిస్థిమితం లేని ఒక మహిళ సంచరిస్తోంది. ఆమెకు ఇల్లు లేదు, ఆత్మీయులు లేరు. విధి వంచించిన ఆ మహిళ దురదృష్టవశాత్తు తీవ్రమైన గాయాల పాలైంది. రక్తస్రావంతో, నొప్పితో అల్లాడుతున్న ఆమెను చూసి చాలామంది జాలిపడి వెళ్ళిపోయారే తప్ప, ఆమెను ఆసుపత్రికి చేర్చే సాహసం చేయలేదు. దేవుడిలా వచ్చిన పోలీసులు ఈ విషయం ఏఎస్ఐ గొల్లపల్లి శ్రీనివాస్ గారికి తెలియగానే, ఆయన తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాలపాలై నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ మహిళను చూసి ఆయన మనసు ద్రవించింది. అసహ్యం అనుకోకుండా, ఏమాత్రం వెనుకాడకుండా ఆమెను దగ్గరుండి 108 సిబ్బంది సాయంతో వాహనంలోకి ఎక్కించారు. ఆసుపత్రిలో అండగా నిలిచి.. కేవలం ఆసుపత్రికి పంపి చేతులు దులుపుకోలేదు ఆ ఖాకీ వన సేవకులు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు తక్షణమే వైద్యం అందేలా చూశారు. మతిస్థిమితం లేకపోవడంతో ఆమె తన నొప్పిని కూడా సరిగ్గా చెప్పుకోలేని స్థితిలో ఉంటే, కానిస్టేబుల్ శ్రీనివాస్ ఒక సోదరుడిలా అండగా నిలిచి వైద్యులతో మాట్లాడి చికిత్స చేయించారు. సమాజానికి గొప్ప సందేశం చట్టాన్ని కాపాడడమే కాదు, మానవత్వాన్ని కాపాడటం కూడా మా బాధ్యత అని చాటిచెప్పిన ఏఎస్ఐ గొల్లపల్లి శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు 108 సిబ్బందిని స్థానిక ప్రజలు వేనోళ్ల పొగుడుతున్నారు. "ఆపదలో ఉన్న మనిషికి సాయం చేయడమే అసలైన సేవ" అని వారు నిరూపించారు. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది. మంచి మనసు చాటుకున్న ఈ పోలీసు అధికారులకు 'హ్యాట్సాఫ్' చెబుతోంది జన్నారం సమాజం!

# కామారెడ్డిజిల్లాలో యూరియా కొరత లేదు

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 29, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో యాసంగి పంటలకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లాలో అన్ని కౌంటర్లలో యూరియా విక్రయం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని, యూరియా కొనుగోలు చేసే రైతు ఆధార్ కార్డ్ , పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని సెంటర్ కు విధిగా వెళ్లాలన్నారు. అవసరమైన కౌంటర్ల దగ్గర శామియాన ను ఏర్పాటు చేసి, త్రాగు నీటి వసతినీ కల్పించి యూరియా విక్రయం చేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ కో ఆపరేటివ్ అధికారులకు ఆదేశించారు. యూరియా అమ్మకాలను విధిగా అన్ని సెంటర్లను సందర్శించాలని వివిధ శాఖల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా మండల స్థాయి విజిలెన్స్ టీం లను ఏర్పాటు చేసుకొని అనగా తహశీల్దార్, ఎస్ఐ , ఎంఏవోతో కూడిన టీములను మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారినీ ఆదేశించారు. యూరియా కు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే రాష్ట్ర టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 జిల్లాస్థాయి టోల్ ఫ్రీ నెంబర్ 8977746047 ను అందుబాటులోలి ఉంచడం జరిగినదని తెలియజేశారు.

**యూరియా అవసరంసరఫరా వివరాలు**

మొత్తం అవసరమైన యూరియా: 39,645 మెట్రిక్ టన్నులు

ఈ రోజుకు అందిన మొత్తం పరిమాణం: 24,812 మెట్రిక్ టన్నులు

ఇప్పటివరకు పంపిణీ చేసిన పరిమాణం: 16,745 మెట్రిక్ టన్నులు

ఇంకా అవసరమైన మిగులు పరిమాణం: 14,833 మెట్రిక్ టన్నులు

**అంతకు ముందు**

రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.